విశాఖపట్టణం
శుక్రవారం 19 జూన్ 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక:146 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

పెట్రో ధరల తగ్గింపు

# ఇప్పట్లో లేనట్లే

యుద్ధ పరిస్థితులు చక్కబడినా కష్టమే

కేంద్ర పెట్రోలియం శాఖ స్పష్టీకరణ



2



# ధరల స్థిరీకరణ చేస్తాం

పంటలకు గిట్టుబాటు ధర అందిస్తాం

మార్కెటింగ్ అవకాశాలను పెంపొందిస్తాం

అక్వా రైతులకు అండగా ఉంటాం

వ్యవసాయ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు

(అమరావతి - జయజయహే)

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో పొగాకు, మామిడి, ఆక్వా ధరలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పొగాకు మార్కెట్ పరిస్థితులపై, సంబంధిత రైతుల సమస్యలు, ధరల స్థిరీకరణపై చర్చించారు సీఎం. పొగాకు బోర్డు ప్రతినిధులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించారు. మామిడి రైతుల సమస్యలు, మార్కెటింగ్ అవకాశాలపై సమీక్షించారు. మామిడి దిగుబడులు, ధరల పరిస్థితులపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులు ఓ నివేదిక అందజేశారు. ఆక్వా ఫీడ్ ధర తగ్గించాలని తయారీదారులను సీఎం చంద్రబాబు నాయుడు కోరడంతో వారు సానుకూలంగా స్పందించారు. దీంతో ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నిర్దేశించడంతో ఆక్వా ఫీడ్ ధర ..మిగతా 2లో

# తీరం వెంబడి గ్రీన్ బెల్ట్

ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడాలి

మాటలకు పరిమితం కారాదు

తీర ప్రాంత వృక్ష సంపదను రక్షించాలి

యాక్షన్ ప్లాన్‌తో రంగంలోకి దిగాలి

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

అటవీశాఖ అధికారులతో దిశానిర్దేశం





(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం కంకణం కట్టుకుంది. తీర ప్రాంతాల్లో అటవీ సంపదను పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అమరావతి సచివాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని కోస్తా తీర ప్రాంతాల్లో భారీ స్థాయిలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్వహించిన ఈ కీలక సమీక్ష చేసారు. రాష్ట్రానికి సుదీర్ఘమైన సముద్ర తీరం ఉంది. సముద్ర తీర ప్రాంతాలను ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడటం ఎంతో ముఖ్యం. తుపాన్లు, ఇతర విపత్తుల ప్రభావాన్ని తగ్గించడానికి తీరం వెంబడి గ్రీన్ బెల్ట్ ఎంతో అవసరం. అందుకే తీర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. అక్కడ హరిత వలయాలను (గ్రీన్ బెల్ట్స్) భారీగా విస్తరించాలని అధికారులకు సూచించారు. సముద్ర తీరంలో వృక్ష సంపదను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. గ్రీన్ బెల్ట్ అభివృద్ధి అనేది కేవలం మాటలకే పరిమితం కాకూడదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికోసం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. తీర ప్రాంత వాతావరణ పరిస్థితులకు ..మిగతా 2లో

# బెయిల్ కావాలా.. సరెండర్ అవుతారా..!?

మీ  పాత్రపై ప్రాథమిక ఆధారాలున్నాయి

ఒక ఎంపీపై కస్టడీలో థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా

పార్లమెంట్‌పై దాడి చేసిన వారికి మీకూ తేడా ఏంటి.. ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ పై తీవ్ర వ్యాఖ్యలు

రఘురామపై దాడి కేసును విచారించిన హైకోర్టు

(అమరావతి - జయజయహే)



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి తిరుగుబాటు ఎంపీ రఘురామకృష్ణ రాజు అరెస్ట్, ఆపై సీఐడీ కస్టడీలో జరిగిన థర్డ్ డిగ్రీ వేధింపుల కేసు ఇప్పుడు ఐపీఎస్ అధికారుల మెడకు గట్టిగా చుట్టుకుంటోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి, నాటి సీఐడీ అదనపు డీజీ పీవీ సునీల్ కుమార్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గురువారం అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒక దేశ పార్లమెంట్ సభ్యుడిని కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని వ్యాఖ్యానిస్తూ.. అసలు ఎప్పటిలోగా సరెండర్ అవుతారు అని నిందితుడైన ఐపీఎస్ అధికారిని న్యాయస్థానం నిలదీసింది. హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఈ కేసు తీవ్రతను వివరిస్తూ సంచలన పోలికను తెరపైకి తెచ్చింది. దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంట్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు.. ఒక పార్లమెంట్ సభ్యుడిని చట్టవిరుద్ధంగా ..మిగతా 2లో

# పవన్ కల్యాణ్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

తెలంగాణ ప్రజలను ఉగ్రవాదులతో పోలుస్తారా

ఇక్కడ సభ వేర్పాటువాదాన్ని ఆపాదిస్తారా

రవీంద్రభారతిలో ఆంధ్రోళ్ల విగ్రహాలు పెడతారా

మరోసారి విరుచుకుపడ్డ టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత



(హైదరాబాద్ - జయజయహే)

తెలంగాణ ప్రజలను, ఉద్యమకారులను ఉగ్రవాదులు, వేర్పాటువాదులతో పోల్చిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ ..మిగతా 2లో



# కారుమూరి సునీల్ అరెస్టు

లిక్కర్ స్కామ్‌లో మంత్రి కుమారుడుకు ఉచ్చు

మద్యం రవాణా, డిస్ట్రిబ్యూషన్, టెండర్లలో అక్రమాలు

క్విడ్ ప్రోకోలో వందల కోట్ల ఆక్రమార్జన

ఇటీవల సోదాల్లో కీలక ఆధారాలు సేకరించిన ఈడీ

మనీ లాండరింగ్ చట్టంలో అరెస్టు చేసిన అధికారులు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

రాజకీయాల్లో మరో సంచలనం చోటుచేసుకుంది. మద్యం స్కాంలో సుదీర్ఘంగా దర్యాప్తు జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు.. వైఎస్సార్ కాంగ్రెస్ ..మిగతా 2లో

# సీబీఐ దర్యాప్తు చేయాలి

సాయికృష్ణ అదృశ్యంపై నిజాలు తేలాలి

పోలీసు శాఖ హస్తం వెనుక ఉంది

డీజీపీకి కూడా ప్రత్యక్ష భాగస్వామ్యం ఉంది

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

బాధిత కుటుంబానికి పరామర్శ

(విజయవాడ - జయజయహే)



విజయవాడ నడిబొడ్డున ఉన్న కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో గాదె సాయికృష్ణ అనే రౌడీషీటర్ అదృశ్యం కావడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయవాడలోని కృష్ణలంకలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించి, వారిని ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై, రాష్ట్ర పోలీసు యంత్రాంగంపై నిప్పులు ..మిగతా 2లో

# 22న ఈఏపీసెట్ ఫలితాలు

25 శాతం ఇంటర్ మార్కులకు వెయిటేజీ

ఉన్నత విద్యా మండలి కీలక నిర్ణయం

2

# డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్..!

సైబర్ నేరాలు, తీవ్రవాదులకు అడ్డా

పైరసీకి, పేపర్ లీకేజీలకు కేరాఫ్

లైంగిక వేధింపుల వ్యాప్తికి అండ

కఠిన చర్యల కోసం పరిశీలిస్తున్న కేంద్రం

3



# పవన్ కల్యాణ్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**




సందర్భంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై ఆమె తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణ అస్తిత్వాన్ని, ఉద్యమ ఆనవాళ్లను ఉద్దేశపూర్వకంగానే పక్కన పెడుతున్నారని ఆమె ఆరోపించారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజునే ఒక సినిమా నటుడు ఇక్కడ సభ పెట్టి, తెలంగాణ వాదాన్ని వేర్పాటువాదంతో పోల్చడం దుర్మార్గమన్నారు. మనం ఎప్పుడైనా దేశం నుంచి వేరవుతామన్నామా? రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక రాష్ట్రం కోరుకుంటే వేర్పాటువాదులంటారా? ఆ తలకాయ లేని సినిమా స్టార్‌పై దేశద్రోహం కేసు పెట్టేందుకు ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. అదే మేము సింగరేణి కార్మికుల కోసం, ప్రజా సమస్యలపై సచివాలయం ముందు ధర్నా చేస్తే మాత్రం మాపై కేసులు పెడతారు" అని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల వెనుక మళ్లీ తెలంగాణపై పక్క రాష్ట్రం పెత్తనం తెచ్చే కుట్రలు దాగున్నాయని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని కవిత ఆరోపించారు. రాచరిక పోకడలంటూ రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయుల కళాతోరణాన్ని తీసేశారని, చార్మినార్, పూర్ణకుంభాన్ని కూడా తొలగించే ప్రయత్నం చేశారని విమర్శించారు. అంతేకాకుండా, సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టారని దుయ్యబట్టారు. కొత్తగా రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో బతుకమ్మ లేకుండా చేసి, ఉద్యమ కాలం నాటి ఆనవాళ్లను గూగుల్‌లో కూడా దొరకకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో 2009లో పెట్టుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా స్మార్ట్ సిటీ పనుల పేరుతో తొలగించి ఇంకా పునరుద్ధరించలేదని మండిపడ్డారు.

తెలంగాణ కళాకారుల అడ్డాయైన రవీంద్రభారతిలో తెలంగాణేతరుడైన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని పెట్టడాన్ని కవిత తప్పుపట్టారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం పెట్టాలనుకుంటే ఏ ఫిల్మ్ సిటీలోనో, థియేటర్లలోనో పెట్టుకోవాలే తప్ప రవీంద్రభారతిలో కాదన్నారు. మన గద్దరన్న పేరుతో సినిమా అవార్డులు ఇవ్వడం ఏంటని, ఆయనకు సినిమాలతో ఏం సంబంధమని ప్రశ్నించారు. గద్దర్ పేరిట జానపద అకాడమీ పెట్టాలే తప్ప, ఇలా సినిమా అవార్డులు ఇవ్వడం ఆయనను అవమానించడమేనన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా సచివాలయం వద్ద జయశంకర్ సార్ విగ్రహం కోసం, అసెంబ్లీలో మహాత్మా పూలే విగ్రహం కోసం పోరాడాల్సి రావడం అత్యంత ఆవేదన కలిగిస్తోందన్నారు. జార్ఖండ్ వంటి రాష్ట్రాలు తమ ఉద్యమకారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి రైల్వే, బస్సు ప్రయాణాల్లో డిస్కౌంట్లు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం 30 నెలలు గడుస్తున్నా ఉద్యమకారులను గుర్తించడంలో కనీస చలనం లేకుండా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. గతంలో 1,200 మంది అమరులను బీఆర్ఎస్ పట్టించుకోలేదని ఆడిపోసుకున్న కాంగ్రెస్, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ ప్రజావ్యతిరేక ప్రభుత్వంపై తాము చాలా సీరియస్‌గా కొట్లాడాల్సి ఉందని, భవిష్యత్ కార్యాచరణపై ఉద్యమకారులు దిశానిర్దేశం చేయాలని కోరారు. తన నేతృత్వంలోని పసికూన లాంటి కొత్త రాజకీయ వేదికను ముందుకు నడిపేందుకు అందరి సలహాలు, సూచనలు కావాలని కవిత ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ధరల స్థిరీకరణ చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...**



కేజీకి రూ.4 తగ్గించేందుకు తయారీదారులు అంగీకరించారు. దీంతో కేజీ ప్రస్తుతం రూ.112 నుంచి రూ.108కి ఫీడ్ ధరలు తగ్గనున్నాయి. ఆక్వా, టొబాకో, మామిడి రైతుల సమస్యలపై గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులతోపాటు ఫీడ్ తయారీదారులతో ఆయన సమావేశమయ్యారు. ధరల స్థిరీకరణలో భాగంగా ఆక్వా రైతులు, తయారీదారులతో కమిటీ వేయాలని ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. 20 రోజుల్లో ఈ కమిటీ నివేదిక ఇవ్వాలని వారికి స్పష్టం చేశారు. అనంతరం ధరపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులు, ఆక్వా రైతులతోపాటు ఫీడ్ తయారీదారులు పాల్గొన్నారు. 2019లో కేజీ ఫీడ్ ధర రూ.87.80 ఉంటే గత ప్రభుత్వం దిగిపోయే నాటికి అది రూ.107.80కి చేరిందని సీఎం చంద్రబాబుకు రైతులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫీడ్ ధర రూ.5.80 తగ్గించిందని రైతులు గుర్తు చేశారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకుని మరింత లాభాలు పొందేలా చర్యలు చేపట్టాలని రైతులకు సీఎం సూచించారు. లక్షలాది మంది ఆధారపడిన ఆక్వా రంగాన్ని పరిరక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# బెయిల్ కావాలా.. సరెండర్ అవుతారా..!?

**మొదటి పేజీ తరువాయి...**



కస్టడీలో పెట్టి శారీరకంగా వేధించిన వారికి మధ్య పెద్ద తేడా లేదు అని హైకోర్టు అభిప్రాయపడింది. చట్టాన్ని రక్షించాల్సిన ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా తనను తాను నియంత్రించుకోవాల్సిన కనీస బాధ్యత లేదా అని ప్రశ్నించింది. ఎంపీ రఘురామకృష్ణ రాజును గుంటూరు సీఐడీ ఆఫీసులో అర్ధరాత్రి వేళ బూటుకాళ్లతో తన్నుతూ, అరికాళ్లపై కొడుతూ అమానుషంగా హింసించబోతున్నారనే విషయం ఫిర్యాదుదారుగా ఉన్న సునీల్ కుమార్ నాయక్‌కు ముందే తెలుసని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఆయన కీలక పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా ఆధారాలు కనిపిస్తున్నాయని కోర్టు పేర్కొంది. ఇలాంటి కస్టోడియల్ టార్చర్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి ముందస్తు బెయిల్ ఒక రక్షణ కవచంగా మారకూడదని బెంచ్ తేల్చిచెప్పింది. న్యాయస్థానం ఘాటు వైఖరిని గమనించిన సునీల్ నాయక్ తరఫు న్యాయవాది సైలెంట్ అయ్యారు. దీంతో కోర్టు స్పందిస్తూ.. ఈ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొనసాగిస్తారా, లేక చట్టాన్ని గౌరవించి స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట సరెండర్ అయ్యే మార్గాన్ని ఎంచుకుంటారా అనేది తేల్చుకోవాలని స్పష్టమైన ఛాయిస్ ఇచ్చింది. దీనిపై పిటిషనర్‌తో మాట్లాడి కోర్టుకు తమ నిర్ణయాన్ని తెలియజేస్తామని లాయర్ కోరడంతో.. హైకోర్టు ఈ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఎలాంటి తుది ఉత్తర్వులు ఇవ్వకుండా తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

**జరిగింది ఇదీ...**

2021లో అప్పటి ఎంపీ రఘురామకృష్ణ రాజుపై సీఐడీ నాన్-బెయిలబుల్ కేసు పెట్టి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్ట్ చేసి గుంటూరు తరలించారు. ఆ రోజు కస్టడీలో చిత్రహింసలు పెట్టారని రఘురామ ఆరోపించారు. ఆ విషయం అప్పట్లో వివాదాస్పదమయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రఘురామకృష్ణ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుంటూరు నగరంలోని నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో నాటి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు ఐపీఎస్ అధికారులు పీవీ సునీల్ కుమార్, సునీల్ నాయక్, పి. సీతారామాంజనేయులు నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ , అప్పటి సీఐడీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్‌లపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే విజయ్ పాల్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా, అరెస్ట్ భయంతో సునీల్ నాయక్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన విచారణకు హాజరు కాకపోవడంతో బీహార్ కు వెళ్లి అరెస్టు చేయాలనుకున్నారు. అయితే ఆయన అక్కడి పోలీసుల సాయంతో బయటపడ్డారు.



# తీరం వెంబడి గ్రీన్ బెల్ట్

**మొదటి పేజీ తరువాయి...**

అనుగుణంగా మొక్కలు నాటాలని అధికారులతో చర్చించారు. ఈ గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి సంబంధించి ఒక 'సమగ్ర కార్యాచరణ ప్రణాళిక' (యాక్షన్ ప్లాన్)ను వెంటనే రూపొందించాలని ఆదేశించారు. పర్యావరణ సమతుల్యత సాధించడమే లక్ష్యంగా ఈ ప్రణాళిక ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు.రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెంచడంలో సామాజిక అడవుల (సోషల్ ఫారెస్ట్రీ) పాత్ర ఎంతో కీలకం. సామాజిక అడవుల పెంపకానికి తీసుకోవాల్సిన కచ్చితమైన చర్యలపై ఈ ఉన్నత స్థాయి భేటీలో చర్చించారు. ఈ సోషల్ ఫారెస్ట్రీ కార్యక్రమాలను కేవలం పట్టణాలకే పరిమితం చేయకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ కాన్సెప్ట్‌ను మరింతగా విస్తరించాలని అధికారులకు సూచించారు. పల్లెల్లోని ఖాళీ స్థలాలు, రహదారుల పక్కన విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేపట్టినా ప్రజల సహకారం లేనిదే అవి విజయవంతం కావని, ఈ వాస్తవాన్ని పవన్ కల్యాణ్ సమీక్షలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం మరింతగా పెంచే దిశగా అధికారులతో ఆయన చర్చించారు. చెట్ల పెంపకం, తీరప్రాంత అటవీ సంరక్షణపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరినీ ఈ హరిత యజ్ఞంలో భాగస్వాములను చేసేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కారుమూరి సునీల్ అరెస్టు


**మొదటి పేజీ తరువాయి...**

సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్ కుమార్‌ను గురువారం అరెస్టు చేశారు. ఇటీవల ఆయన నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ జరిపిన సోదాల అనంతరం లభించిన కీలక ఆధారాల ప్రాతిపదికన ఈ అరెస్టు జరిగినట్లు తెలుస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా జరిగిన మద్యం సరఫరా, డిస్ట్రిబ్యూషన్, టెండర్ల కేటాయింపుల్లో భారీగా అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై ఈడీ గతేడాది నుంచి విచారణ జరుపుతోంది. ఈ కేసులో కారుమూరి సునీల్ కుమార్ కీలక సూత్రధారిగా ఉన్నారని ఈడీ గుర్తించింది. ఈ అరెస్టుకు ముందు ఈడీ బృందాలు హైదరాబాద్, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్‌కు చెందిన ఇళ్లు, వ్యాపార సంస్థలపై ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. ఈ సోదాల్లో భారీగా నగదుతో పాటు, డిజిటల్ డివైజ్‌లు, ఇన్వాయిస్‌లు, కొన్ని డమ్మీ కంపెనీలకు సంబంధించిన బ్యాంకు లావాదేవీల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పత్రాలపై సునీల్‌ను సుదీర్ఘంగా ప్రశ్నించిన అనంతరం, ఆయన సమాధానాలపై సంతృప్తి చెందకపోవడంతో అధికారులు మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్టును నమోదు చేశారు.

ఈడీ వర్గాల సమాచారం ప్రకారం కారుమూరి సునీల్‌పై ప్రధానంగా మూడు కీలక అభియోగాలు ఉన్నాయి. మద్యం బ్రాండ్ల అనుమతులు, డిస్టిలరీల నుంచి సప్లై ఆర్డర్ల కేటాయింపుల్లో క్విడ్ ప్రో కో పద్ధతిలో వందల కోట్ల రూపాయల చేతులు మారాయనేది ప్రధాన ఆరోపణ. మద్యం వ్యాపారాల ద్వారా వచ్చిన నల్లధనాన్ని హవాలా మార్గాల్లో ఇతర రాష్ట్రాలకు, విదేశీ పెట్టుబడులకు మళ్లించారనే ఆరోపణలపై ఈడీ గురిపెట్టింది. తండ్రి మంత్రిగా ఉన్న కాలంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి, బేవరేజెస్ కార్పొరేషన్ అధికారులపై ఒత్తిడి తెచ్చి అనుకూలమైన నిర్ణయాలు తీసుకునేలా చేశారని ఈడీ భావిస్తోంది. కారుమూరి సునీల్ అరెస్టును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కావాలనే ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను వాడుకుంటోందని ఆరోపించింది. రాజకీయంగా ఎదుర్కొనలేకే ఇలాంటి అక్రమ కేసులు, అరెస్టులకు తెరతీస్తున్నారని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు వర్గీయులు మండిపడుతున్నారు. న్యాయస్థానంపై తమకు నమ్మకం ఉందని, చట్టపరంగానే ఈ వేధింపులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

**రాజకీయాల్లో మరింత హీట్!**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ తరహాలోనే ఏపీ మద్యం స్కామ్ కూడా ఇప్పుడు సంచలన మలుపులు తిరుగుతోంది. మాజీ మంత్రి కుమారుడి అరెస్టుతో ఈ కేసులో మరికొందరు కీలక నేతలు, ఉన్నతాధికారుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈడీ అధికారులు సునీల్‌ను కోర్టులో హాజరుపరిచి, తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీకి ఇవ్వాలని కోరనున్నారు.



## పెట్రో ధరల తగ్గింపు

# ఇప్పట్లో లేనట్లే

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. దీంతో దేశీయంగా కూడా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. అయితే తాజాగా ఇరాన్-అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. హోర్ముజ్ నుంచి చమురు సరఫరాకు మార్గం సుగమం అయింది. దీంతో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు దిగి వచ్చాయి. దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయా అనే ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ సమాధానమిచ్చారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ.. వెంటనే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించలేమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని, ముడి చమురు ధరల ధోరణి, సరఫరా పరిస్థితులు, అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావాన్ని అంచనా వేసిన తర్వాతే ఇంధన ధరలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక, ధరల తగ్గింపు విషయంపై పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ కూడా తాజాగా స్పందించారు హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్నప్పటికీ, తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు సమయం పడుతుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా దేశంలోని చమురు కంపెనీలు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయన్నారు. అలాగే చమురుపై ఎక్సైజ్ సుంకం తగ్గింపు కారణంగా కేంద్రం రూ.12 వేల కోట్ల ఆదాయం కోల్పోయిందన్నారు. ఈ నేపథ్యంలో ధరల తగ్గింపు వెంటనే అమల్లోకి వచ్చే అవకాశం లేదన్నారు.

# 22న ఈఏపీసెట్ ఫలితాలు

(అమరావతి - జయజయహే)

ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు వచ్చే సోమవారం విడుదల కానున్నాయి. ఈ క్రమంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలు గురువారం విడుదల కానున్నాయి. ఇవి విడుదలైన మూడు రోజుల తర్వాత అంటే జూన్ 22న ఈఏపీసెట్ ఫలితాలు విడుదల చేయాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈఏపీసెట్‌లో 25 శాతం ఇంటర్మీడియట్ మార్కులకు వెయిటేజీ ఉందన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ రెండో ఏడాది విద్యార్థుల మార్కుల మెరుగుదలకు ప్రభుత్వం ఇంప్రూవ్‌మెంట్ రాసుకునే అవకాశం కల్పించింది. దీంతో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంప్రూవ్‌మెంట్ ఫలితాలు వస్తేగానీ ఈఏపీసెట్‌లో ర్యాంకుల నిర్ణయం కాదు. అందువల్లనే ఈ మార్కులకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈఏపీసెట్ పలితాలు విడుదలైన తర్వాత విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసి ఫలితాలు చెక్ చేసుకోచ్చు. కాగా 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏపీ ఈఏపీసెట్ 2026 ఆన్‌లైన్ పరీక్షలను మే 20 వరకు నిర్వహించారు. ఏపీ ఈఏపీసెట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 3,55,803 మంది దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 3,29,474 మంది అంటే 92.60 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో ఇంజినీరింగ్, ఫార్మసీకి సంబంధించిన ఎంపీసీ స్ట్రీమ్ పరీక్షలకు 2,76,576 మంది దరఖాస్తు చేయగా.. 2,58,545 మంది (93.48 శాతం) పరీక్ష రాశారు.

# సీబీఐ దర్యాప్తు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

చెరిగారు. సాయికృష్ణను హత్య చేశారని జగన్ అన్నారు. ఈ దారుణ హత్య వెనుక కేవలం కృష్ణలంక సీఐ మాత్రమే లేరని, విజయవాడ పోలీస్ కమిషనర్ , రాష్ట్ర డీజీపీ కి కూడా ఇందులో ప్రత్యక్ష భాగస్వామ్యం ఉందని ఆరోపిస్తూ, ఈ కేసుపై సీబీఐ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. మే నెలలోనే కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల వేధింపులు తాళలేక క్రాంతికుమార్ అనే మరో యువకుడు సీఐ పేరును మరణవాంగ్మూలంలో ప్రస్తావిస్తూ ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ గుర్తుచేశారు. ఆ ఘటన మరిచిపోకముందే మే 9న సాయికృష్ణను పోలీసులు చట్టవిరుద్ధంగా స్టేషన్‌కు తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారని ఆక్షేపించారు. కొడుకు కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన తల్లిని చూసి నీ కొడుకు ఫోటోకు దండ వేసుకో అని సీఐ హేళన చేశారు. బాధిత కుటుంబం, లాయర్ కలిసి డీజీపీ కార్యాలయంలో రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదును చెత్తబుట్టలో వేశారు. తప్పు చేస్తే కోర్టులు శిక్షిస్తాయి కానీ, పోలీసులే చేతుల్లోకి తీసుకుని గోళ్లు పీకి, చిత్రహింసలు పెట్టి చంపేస్తారా అని జగ ప్రశ్నించారు. సాయికృష్ణను పోలీసులు కొట్టి చంపేసిన తర్వాత గుట్టుచప్పుడు కాకుండా దహనం చేశారని, ఆపై సాయికృష్ణ తల్లితో సర్దుబాటు కోసం అధికార తెలుగుదేశం, జనసేన పార్టీల ఇన్‌ఛార్జ్‌లను రంగంలోకి దించి బేరసారాలు ఆడించారని జగన్ సంచలన ఆరోపణలు చేశారు. పోలీసుల డ్రామాను గమనించిన తల్లి జూన్ 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయడం, వైఎస్సార్‌సీపీ అండగా నిలబడటంతోనే పోలీసుల గుట్టు రట్టయిందని పేర్కొన్నారు. కోర్టుల జోక్యంతో గత్యంతరం లేకనే సీఐని సస్పెండ్ చేశారని మండిపడ్డారు. ఒక దేశంలో సామాన్యుడి ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, హత్య చేసిన అధికారిని అరెస్ట్ చేయకుండా కేవలం తాత్కాలికంగా విధుల్లోంచి తప్పించే సస్పెన్షన్ వేటు వేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని జగన్ విమర్శించారు. ఒక హత్య కేసును దాచిపెట్టేందుకు ఏసీపీ, సీపీ, డీజీపీ వరకు అందరూ కలిసికట్టుగా ప్రయత్నించారు. నేరస్తులను వెనకేసుకొస్తున్న విజయవాడ సీపీ, రాష్ట్ర డీజీపీలతో పాటు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై ఐపీసీ సెక్షన్ 302 కింద మర్డర్ కేసు నమోదు చేయాలి అని తేల్చి చెప్పారు. ఈ అక్రమాలను కప్పిపుచ్చేందుకు ఒక ఎస్పీ స్థాయి అధికారి చేత విచారణ జరిపించడం లా అండ్ ఆర్డర్‌తో చెలగాటం ఆడటమేనన్నారు. సచివాలయం, డీజీపీ కార్యాలయం, ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలోనే ఇలాంటి ఘోరాలు జరుగుతుంటే రాష్ట్రంలో ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు దగ్గరుండి కొంతమంది పోలీసు అధికారులను ప్రోత్సహించడం వల్లే ఇలాంటి లాకప్‌డెత్‌లు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ కేసులో నిజాలు బయటకు రావాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగాల్సిందేనని స్పష్టం చేశారు. సాయికృష్ణ కుటుంబానికి, అలాగే ఆత్మహత్య చేసుకున్న క్రాంతికుమార్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు, వారి తరఫున కోర్టుల్లో జరిగే న్యాయపోరాటంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా తోడుంటుందని జగన్ హామీ ఇచ్చారు.

# రాజమహేంద్రవరంలో బిజెపి శంఖారావం

### 12 ఏళ్ల మోదీ పాలనతోనే దేశ ప్రగతి - పివిఎన్ మాధవ్

**రాజమహేంద్రవరం: జయ జాయిహే :**

జూన్ 18: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గడచిన 12 ఏళ్లుగా దేశం అన్ని రంగాల్లో అగ్రపథంలో దూసుకెళ్తోందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి అందడమే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. నేడు రాజమహేంద్రవరంలో ఆయన పర్యటించి, పలు అభివృద్ధి మరియు ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐకార్ -- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కమర్షియల్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పాల్గొన్న మాధవ్, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతికత, వ్యవసాయ పరిశోధనల ఆవశ్యకతపై నిపుణులతో చర్చించారు. కోటగుమ్మం సెంటర్‌లో బిజెపి ఓబిసి మోర్చా, పోస్టల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో





నిర్వహించిన కేంద్ర పథకాల రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొని, అర్హులైన లబ్ధిదారులను నమోదు చేయించారు. నగరం లోని విశిష్ట వ్యక్తుల సమావేశంలో ప్రసంగిస్తూ.. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, మహిళా సాధికారతతో కూడిన మోదీ 12 ఏళ్ల పాలన ప్రజలకు ఎలా చేరువయ్యాయో వివరించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పోస్టల్ శాఖ అధికారులు, మేధావులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### గంజాయి కేసులో నిందితుడికి
# రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

### తీర్పునిచ్చిన చోడవరం కోర్టు

**చోడవరం,జూన్,18, జయ జయహే**



అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో చోడవరం నైన్త్ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి ఎం.హరి నారాయణ గురువారం కీలక తీర్పు వెలువరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అందించిన వివరాలు ప్రకారంనిందితుడు కార్తీక్ (26), ఈరోడ్ గ్రామం/జిల్లా, తమిళనాడుకు చెందినవాడు.నిందితుడి వద్ద నుంచి గతంలో 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కోర్టులో నిందితుడు తనపై మోపబడిన అభియోగాలను స్వచ్ఛందంగా అంగీకరించాడు. దీంతో ఎన్డిపిఎస్ చట్టం కింద నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ, 02 (రెండు) సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.1,000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక వారం సాధారణ శిక్ష అనుభవించాలని న్యాయస్థానం ఆదేశించింది.నిందితుడు 27.03.2024 మార్చి 27 నుండి 2026 జూన్ 18 వరకు రిమాండ్‌లో గడిపిన కాలాన్ని సిఆర్పిసి సెక్షన్ 428 ప్రకారం శిక్షా కాలంలో మినహాయించనున్నారు. ఈ కేసులోని రెండవ నిందితుడు మువ్వల శ్రీను పై విచారణ ప్రస్తుతం కోర్టులో కొనసాగుతోంది.

**పోలీస్ మరియు ప్రాసిక్యూషన్ కృషి**

ఈ కేసును కె.కోటపాడు ఎస్సై రాజన ధనుంజయ్ అత్యంత సమగ్రంగా దర్యాప్తు చేసి, కోర్టులో పక్కా సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టారు. ప్రభుత్వ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీపురుపల్లి సూర్య నారాయణ బలమైన వాదనలు వినిపించి నిందితుడికి శిక్ష పడేలా చేశారు.

**జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, హెచ్చరిక**

మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేసే ఒక సామాజిక రుగ్మత. గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందనీ హెచ్చరించారు. యువత వీటికి దూరంగా ఉండాలి. జిల్లాలో ఎక్కడైనా మాదక ద్రవ్యాల గురించిన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి, సమాజ రక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.



## యాదవులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### సనపల రవీంద్ర భరత్

**విశాఖపట్నం, జూన్ 18(:జయ జయహే )**

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని ఈదుమూడి గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన యువకులు, గొర్రెల కాపరులపై జరిగిన అమానుష దాడులను నిరసిస్తూ.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు ఆదేశాలతో జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో లిగ్రీన్ పార్క్ హోటల్ జంక్షన్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సనపల రవీంద్ర భరత్ మాట్లాడుతూ, సామాజిక న్యాయానికి మూలస్తంభమైన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రస్తుత ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని విమర్శించారు. వెనుకబడిన వర్గాలకు ఆయన సాధించిన హక్కులను నేడు బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్ణయాత్మక పదవుల నుండి బీసీ నాయకులను దూరం పెడుతున్నారు. బీసీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన ప్రాతినిధ్య హక్కులను బలహీనపరుస్తున్నారు. సమానత్వం కోసం పోరాడే బీసీ నాయకులను రాజకీయంగా ఒంటరిని చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పర్చూరు నియోజకవర్గంలోని ఈదుమూడి గ్రామంలో యాదవ యువకులు, గొర్రెల కాపరులపై అధికార పక్షానికి చెందిన వ్యక్తులు దాడులకు పాల్పడ్డారు. యాదవ మహిళలపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసి దౌర్జన్యానికి దిగారు. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు దాడులకు పాల్పడిన వారికే రక్షణ కల్పిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలకు నిరసనగా యాదవ సంఘాలు ఒంగోలు కలెక్టరేట్ వద్ద భారీ ధర్నాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోని బీసీ వర్గాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పర్చూరు ఈదుమూడి ఘటనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై జరుగుతున్న అన్యాయాలను శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కొంటామని తెలిపారు. పూలే సత్యశోధక సమాజ్ స్ఫూర్తిని తిరిగి రగిలించి, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం బీసీ సమాజం ఐక్యంగా పోరాడుతుందని స్పష్టం చేశారు.

# సమాచార రంగంలో మూడు దశాబ్దాల అనుభవానికి గుర్తింపు

### జోన్-1 రీజినల్ జాయింట్ డైరెక్టర్‌గా కె. సదారావు బాధ్యతల స్వీకరణ

**విశాఖపట్నం, జూన్ 18 జయ జయహే**

సమాచార పౌర సంబంధాల శాఖలో మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలు అందించిన సీనియర్ అధికారి కె. సదారావు బుధవారం జోన్-1 రీజినల్ జాయింట్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా చేరవేయడంలో విశేష అనుభవం కలిగిన ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ఆదేశాల మేరకు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ బాధ్యతలతో పాటు విశాఖపట్నం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించనున్నారు.




**అంకితభావంతో సాగిన సేవా ప్రస్థానం**

సదారావు 1991 సంవత్సరంలో పాడేరు ప్రాంతంలో అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (ఏపీ ఆర్ వో),గా తన సేవా ప్రయాణాన్ని ప్రారంభించారు. అనంతరం శాఖలోని వివిధ కీలక హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించారు.

డివిజనల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా పలు ప్రాంతాల్లో సేవలందించడంతో పాటు,విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (వి ఎం సి)లో పీఆర్‌వోగా పనిచేశారు. అనంతరం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) గా ప్రజా సమాచార వ్యవస్థను బలోపేతం చేశారు.

తదుపరి విజయవాడ నగరంలో అసిస్టెంట్ డైరెక్టర్, నెల్లూరులో ఉప సంచాలకుడుగా, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ మరియు డిప్యూటీ డైరెక్టర్ హోదాల్లో విశేష సేవలు అందించారు. వివిధ స్థాయిలలో ఆయన ప్రదర్శించిన పరిపాలనా నైపుణ్యం, ప్రజా సంబంధాల నిర్వహణలో చూపిన ప్రతిభ ఈ పదోన్నతికి దోహదపడింది.

**ప్రజలకు ప్రభుత్వ సంక్షేమాన్ని మరింత చేరువ చేస్తాను**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సదారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాచార వ్యవస్థను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేస్తూ ప్రజలకు వేగవంతమైన సమాచారాన్ని అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సమాచార శాఖ పాత్రను మరింత బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

**అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు**

బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ అన్నమ్మ, సిబ్బంది ఇందిర, మోహనరావు, అలీం తదితరులు పాల్గొని సదారావుకు శు భాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో శాఖ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

**ప్రజా సమాచార రంగానికి మరో మైలురాయి**

సమాచార పౌర సంబంధాల శాఖలో అడుగడుగునా అనుభవాన్ని సొంతం చేసుకున్న కె. సదారావు రీజినల్ జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం శాఖకు కొత్త ఉ త్సాహాన్ని, ప్రజా సమాచార వ్యవస్థకు మరింత బలోపేతాన్ని అందించనుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్..!

### సైబర్ నేరాలు, తీవ్రవాదులకు అడ్డా
### పైరసీకి, పేపర్ లీకేజీలకు కేరాఫ్
### లైంగిక వేధింపుల వ్యాప్తికి అండ
### కఠిన చర్యల కోసం పరిశీలిస్తున్న కేంద్రం

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

ప్రముఖ మెసేజింగ్ ప్లాట్ ఫామ్ టెలిగ్రామ్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు, సైబర్ నేరాలకు ప్రధాన వేదికగా మారిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత రోజుల్లో టెలిగ్రామ్ ఓ సరికొత్త 'డార్క్ వెబ్'లా రూపాంతరం చెందిందని, నేరస్థులు, సైబర్ మోసగాళ్లు, తీవ్రవాద గ్రూపులు చట్టం నుంచి తప్పించుకోవడానికి దీనిని విరివిగా ఉపయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో ప్రభుత్వం ఇవాళ ఓ కీలక అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ, పంపిణీకి టెలిగ్రామ్ ఛానళ్లు వేదికగా మారాయని ప్రభుత్వం పేర్కొంది. ఇది దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోందని తెలిపింది. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా ప్రకారం, టెలిగ్రామ్ వేదికగా జరుగుతున్న సైబర్ మోసాలపై ఫిర్యాదులు భారీగా పెరిగాయి. హ్యాకర్లు, సైబర్ నేరగాళ్లు దొంగిలించిన డేటాను విక్రయించడానికి, మనీ లాండరింగ్ కోసం 'మ్యూల్ బ్యాంక్ ఖాతాల'ను కొనుగోలు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్‌ను వాడుతున్నారు. చిన్నారుల లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ టెలిగ్రామ్ ద్వారా వ్యాప్తి చెందుతోందని, భద్రతా సంస్థలకు ఇది పెద్ద సవాలుగా మారిందని కోర్టుకు తెలిపింది. ఉగ్రవాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు తమ భావజాలాన్ని ప్రచారం చేసేందుకు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం ద్వారా పౌర సమాజంలో అశాంతిని రేకెత్తించడానికి టెలిగ్రామ్ గ్రూపులను వాడుకుంటున్నాయని చెప్పింది. కొన్ని ప్రమాదకరమైన ఆండ్రాయిడ్ అప్లికేషన్లు బాధితుల డేటాను దొంగిలించడానికి టెలిగ్రామ్‌ను కమాండ్ అండ్ కంట్రోల్ ప్లాట్ ఫామ్‌గా వాడుకుంటున్నాయి. గూగుల్ ప్లే ప్రొటెక్ట్‌ను బైపాస్ చేసే టూల్స్, నకిలీ ఫైనాన్స్ యాప్‌ల రూపంలో ఉండే మాల్వేర్‌లను ఇక్కడ బహిరంగంగానే ప్రకటిస్తున్నారని కేంద్రం కోర్టుకు చెప్పింది. గతంలో లీకైన డేటాబేస్‌ల ఆధారంగా పౌరుల మొబైల్ నంబర్లు, ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డుల వివరాలు, సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని యాక్సెస్ చేసేలా టెలిగ్రామ్ బోట్లు పనిచేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. కేవలం సైబర్ నేరాలే కాకుండా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు, కాపీరైట్ ఉన్న కంటెంట్‌ను అనధికారికంగా పంపిణీ చేయడం ద్వారా కంటెంట్ క్రియేటర్లకు భారీ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తోందని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. టెలిగ్రామ్‌లో ఉన్న మితిమీరిన ప్రైవసీ, అనామక ఫీచర్లు నేరగాళ్లకు రక్షణ కవచాలుగా మారాయని కేంద్రం అఫిడవిట్‌లో వివరించింది. వినియోగదారులు తమ ఫోన్ నంబర్లు, టెలిగ్రామ్ ఐడీలను దాచుకునే సదుపాయం ఉండటం వల్ల, నేరాల వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించడం పరిశోధనా సంస్థలకు అత్యంత క్లిష్టంగా మారుతోందని కోర్టుకు విన్నవించింది కేంద్రం.

## స్పందించిన పంచాయితీ తొలగించిన తుప్పలు

**చోడవరం జూన్ 18 జయ జయహే**



చోడవరం పట్టణ పరిధిలోగల ప్రాంతాల్లో తుప్పలు పెరిగిపోయి కాలువలు పనిచేయడం లేదంటూ సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి చేసిన ఫిర్యాదు పై గ్రామ పంచాయతీ వారు స్పందించారు. దీనిపై గురువారం పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో పంచాయతీ సెక్రటరీ గంగాధర్ స్పందించి వెంటనే వాటి మీద ప్రాంతంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, మురుగునీరు పర్యాయ విధంగా చర్యలు చేపట్టారు. దీంతో సిఐటియు తరఫున పంచాయతీ వారికి ధన్యవాదాలు తెలిపారు. కోటవీధిలో కొన్నిచోట్ల వాటర్ రాకపోవడం, చెత్త బండి రాకపోవడం, అలాగే దోమల మందు పిచికారి చేయడం వంటివి చేయాలని అధికారులు దృష్టికి తీసుకువెళ్లి న నేపథ్యంలో శుక్రవారం కోటవీధి లో సమస్యలు పరిష్కరించే దిశగా చర్య తీసుకుంటామని కార్యదర్శి చెప్పారన్నారు.

### 19 ఏళ్ల యువతి అదృశ్యం..
# ఆచూకీ కోసం పోలీసుల గాలింపు

**ధవళేశ్వరం :జయజయహే:జూన్ 18**



ధవళేశ్వరం పరిధిలో ఓ యువతి అదృశ్యమైన ఘటనపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఉప్పలగుప్తం మండలం విలసవల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి దీపిక (19), తండ్రి వీర వెంకట వేణు, ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం 5 గంటల సమయంలో తన బావతో కలిసి ధవళేశ్వరం మెయిన్ రోడ్డులో ఉన్న తన మేనమామ స్వీట్ షాపుకు వచ్చింది. అనంతరం అక్కడి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. దీపిక ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె తల్లి కొత్తపల్లి లావణ్య బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోయింది. దీంతో ఆమె ధవళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీపిక ఆచూకీ తెలిసిన వారు వెంటనే ధవళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ -- 9440796586,సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ -- 9908884719

# భారీగా పెరుగుతున్న డిజిటల్ నేరాలు

(సి.హెచ్.ప్రతాప్)

సాంకేతిక విప్లవం ప్రపంచాన్ని మరింత అనుసంధానితంగా, వేగవంతంగా మార్చింది. డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, సామాజిక మాధ్యమాలు, కృత్రిమ మేధస్సు వంటి సాంకేతిక పరిణామాలు ప్రజల జీవితాలను సులభతరం చేస్తున్నాయి. అయితే ఇదే సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా సైబర్ నేరాలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి.

భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది. 2024లో దేశవ్యాప్తంగా 22 లక్షలకుపైగా సైబర్ నేరాలు నమోదయ్యాయి. డిజిటల్ సైబర్ క్రైమ్ సూచికల ప్రకారం దేశంలో ప్రతి నిమిషానికి సగటున 761 సైబర్ దాడులు జరుగుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీయులు సైబర్ మోసాల కారణంగా రూ.22,842 కోట్లకు పైగా నష్టపోయినట్లు అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నష్టం కేవలం వ్యక్తులకే పరిమితం కాకుండా బ్యాంకింగ్, వ్యాపార, పారిశ్రామిక రంగాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.

మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు సైబర్ నేరాల నమోదులో ముందంజలో ఉన్నాయి. మరోవైపు దేశంలోని కేవలం పది జిల్లాల నుంచే సుమారు 80 శాతం సైబర్ మోసాలు నిర్వహించబడుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, సైబర్ మోసాలకు గురవుతున్న వారిలో ఎక్కువమంది యువతే. 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు సుమారు 79 శాతం బాధితులుగా ఉన్నారు. స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం, పెట్టుబడులపై త్వరిత లాభాల ఆశ, సామాజిక మాధ్యమాలపై అధిక ఆధారపడటం దీనికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.

ప్రస్తుతం ఆర్థిక మోసాలు, ఫిషింగ్ దాడులు, నకిలీ పెట్టుబడి పథకాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, క్రిప్టోకరెన్సీ మోసాలు, సోషల్ మీడియా హ్యాకింగ్‌లు ప్రధాన సైబర్ నేరాలుగా మారాయి. బ్యాంకింగ్ మరియు ఆర్థిక సేవల రంగంలోనే రూ.8,200 కోట్లకు పైగా నష్టం సంభవించగా, ఈ-కామర్స్ మరియు రిటైల్ రంగాల్లో రూ.5,800 కోట్లకు పైగా నష్టం నమోదైంది. 2025లో నకిలీ వెబ్‌సైట్లు 65 శాతం, నకిలీ ఆర్థిక యాప్‌లు 83 శాతం పెరిగినట్లు అంచనాలు తెలియజేస్తున్నాయి. ఇటీవల "డిజిటల్ అరెస్ట్" పేరుతో పోలీసు, సీబీఐ, ఈడీ అధికారులుగా నటిస్తూ ప్రజలను బెదిరించి కోట్ల రూపాయలు దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా కూడా సైబర్ నేరాల ప్రభావం తీవ్రమవుతోంది. 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైబర్ నేరాల వల్ల 184 బిలియన్ డాలర్లకు పైగా నష్టం సంభవించింది. ముఖ్యంగా రాన్సమ్‌వేర్ దాడులు సంస్థలకు పెద్ద సవాలుగా మారాయి. గత ఐదేళ్లలో ఈ దాడులు గణనీయంగా పెరిగాయి. చిన్న, మధ్య తరహా సంస్థలలో దాదాపు 13 శాతం సంస్థలు గత ఏడాదిలో రాన్సమ్‌వేర్ దాడులను ఎదుర్కొన్నాయి. డేటా చోరీ, మేధో సంపత్తి దొంగతనం, కీలక మౌలిక వసతులపై సైబర్ దాడులు దేశాల భద్రతకు కూడా ముప్పుగా మారుతున్నాయి.



సైబర్ నేరాల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల విస్తరణ, ఇంటర్నెట్ వినియోగం పెరగడం, ఆన్‌లైన్ వ్యాపారాల వృద్ధి, సామాజిక మాధ్యమాల విస్తరణ, సైబర్ భద్రతపై అవగాహన లోపం ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అంతేకాకుండా కృత్రిమ మేధస్సు ఆధారిత డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ వాయిస్ కాల్స్, ఆటోమేటెడ్ మోసాలు కొత్త సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఒక వ్యక్తి గొంతును అనుకరించి కుటుంబ సభ్యులను మోసం చేసే ఘటనలు కూడా పెరుగుతున్నాయి.

ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ద్వారా పలు చర్యలు చేపడుతోంది. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్, హెల్ప్‌లైన్ 1930, డిజిటల్ మోసాల పర్యవేక్షణ వ్యవస్థలు ప్రజలకు సహాయపడుతున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కూడా ఆధునిక భద్రతా ప్రమాణాలను అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ సైబర్ నేరగాళ్లు నిరంతరం తమ వ్యూహాలను మార్చుకుంటుండటంతో అప్రమత్తత అత్యవసరమైంది.

తెలియని లింక్‌లపై క్లిక్ చేయకపోవడం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోకపోవడం, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించడం, ద్వి-దశల భద్రతను అమలు చేయడం వంటి జాగ్రత్తలు పాటించాలి. పిల్లలు, యువత, వృద్ధులకు ప్రత్యేక సైబర్ భద్రత శిక్షణ అవసరం. పాఠశాలలు, కళాశాలల్లో సైబర్ అవగాహనను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది.

డిజిటల్ యుగంలో సైబర్ భద్రత ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు; అది జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా మారింది. సాంకేతిక పురోగతితో పాటు సైబర్ నేరాలు కూడా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం, సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ పెను ముప్పును సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతారు. అప్రమత్తత, అవగాహన, సాంకేతిక రక్షణ చర్యలే సైబర్ నేరాలపై అత్యంత ప్రభావవంతమైన ఆయుధాలు.

## చదువు అంటే డబ్బేనా?..

# జ్ఞానం యొక్క అసలు అర్థం




ఆధునిక ప్రపంచంలో చదువు యొక్క ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. చదువు ఎవరికి అవసరం అంటే -- ప్రతి ఒక్కరికీ అవసరం. ఉద్యోగం సంపాదించాలన్నా, వ్యాపారం చేయాలన్నా, వ్యవసాయం చేయాలన్నా కూడా చదువు ఉండాలి. కానీ ఇవన్నీ ఎందుకు చేస్తున్నాం? చివరికి డబ్బు సంపాదించడానికే కదా! అందుకే నేడు సమాజంలో "చదువు = డబ్బు" మరియు "డబ్బు = చదువు" అనే భావన బలపడుతోంది.

మనమే మన పిల్లలకు చిన్నప్పటి నుంచే ఒక దారి చూపిస్తున్నాం చిన్నప్పటి నుంచి ఒక బలమైన భావనను వారి మదిలో చూపిస్తున్నాము-- "బాగా చదువు, మంచి ఉద్యోగం వస్తుంది, ఎక్కువ డబ్బు సంపాదిస్తావు, ఇల్లు, కార్లు కొనుగోలు చేస్తావు" అని. ఈ విధంగా మనమే చదువును డబ్బుతో సమానంగా చూపిస్తున్నాం. కానీ చదువు అనేది నిజంగా డబ్బు కోసం మాత్రమేనా?

చదువు అనేది జ్ఞానసముపర్జన మార్గము. దానికి పరిమితి లేదు, అంతం లేదు. కానీ మనం చదువుని కోర్సులు పూర్తి చెయ్యడానికి, మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు సంపాదించడానికే పరిమితం చేస్తున్నాం. పిల్లలు పుట్టగానే అమ్మాయి అయితే డాక్టర్, అబ్బాయి అయితే ఇంజనీర్ కావాలని ముందే నిర్ణయించి, 10వ తరగతి నుంచి వీదీదూ లేదా దీ.ఎవష్ట వరకు ఒకే దారిలో నడిపిస్తున్నాం.

అయితే, మనం ఒకసారైనా ఆలోచించామా? చదువు అంటే పుస్తకాలు బట్టి పట్టడం మాత్రమేనా? కచ్చితంగా కాదు. చదువు అంటే జ్ఞానం ఆర్జించడం. ఆ జ్ఞానం పుస్తకాలలో మాత్రమే ఉండదు. జీవితం లో ప్రతి అనుభవం ఒక పాఠమే జ్ఞానసముపర్జనకు మార్గమే.

### మన పొరపాట్లు ఏమిటి?

ఇప్పటివరకు మనం చేసిన పెద్ద పొరపాటు -- చదువును మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలతో మాత్రమే కొలవడం. బట్టి పట్టి సాధించిన మార్కులు తాత్కాలిక విజయాన్ని ఇస్తాయి కానీ జీవితంలో ఉపయోగపడే జ్ఞానాన్ని ఇవ్వవు. పిల్లల ఆసక్తులు, ప్రతిభలు, భావోద్వేగాలు -- ఇవన్నీ పక్కన పెట్టి ఒకే కొలమానంతో అందరినీ కొలవడం కూడా ఒక తప్పే.

మరొక పొరపాటు -- ఎక్కువ ఫీజులు ఉన్న పాఠశాలల్లో చదివిస్తే మంచి భవిష్యత్తు వస్తుందని నమ్మకం. కానీ మంచి విద్య అనేది ఫీజుల్లో కాదు, బోధనలో మరియు విలువల్లో ఉంటుంది.

### పరిష్కారం ఏమిటి?

ముందుగా మన ఆలోచన మార్చుకోవాలి. చదువు అంటే కేవలం డబ్బు సంపాదించే సాధనం కాదు -- అది మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మార్గం. పిల్లలకు ర్యాంకులు సంపాదించడం మాత్రమే కాదు, స్వయంగా ఆలోచించే విధానాన్ని నేర్పించాలి. ఇతరులతో పోటీ పడి విజయం సాధించడమే కాదు, ఇతరులకు ఎందుకు సహకారం అందివ్వాలి అనే జ్ఞానాన్ని నేర్పించాలి.

జ్ఞానం అనేది పుస్తకాలకే పరిమితం కాదు. సంగీతం నేర్చుకోవడం, క్రీడలు ఆడటం, పాకశాస్త్రం, భాషలు నేర్చుకోవడం, కళలు అభ్యసించడం -- ఇవన్నీ కూడా విద్యలో భాగమే. ప్రతి మనిషి జీవితాంతం ఒక నిత్య విద్యార్థిగా ఉండాలి.

### ప్రభుత్వాల పాత్ర

ప్రభుత్వాలు విద్యా విధానాలను మార్చాలి. కేవలం పరీక్షలపై ఆధారపడిన వ్యవస్థను తగ్గించి, నైపుణ్యాలపై ఆధారపడిన విద్యను ప్రోత్సహించాలి. పాఠశాలల్లో విలువల విద్య, జీవన నైపుణ్యాలు, సామాజిక బాధ్యతలు కూడా నేర్పించాలి.

### తల్లిదండ్రుల పాత్ర

తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి తగ్గించాలి. వారి ఆసక్తులను గౌరవించాలి. "మా పిల్లాడు డాక్టర్ అవ్వాలి" అనే బదులు "మా పిల్లాడు మంచి మనిషి కావాలి" అనే లక్ష్యంతో పెంచాలి. కుటుంబ విలువలు, గౌరవం, సహనం -- ఇవి ఇంట్లోనే నేర్పాలి.

### పిల్లల పాత్ర

పిల్లలు కూడా చదువును ఒక భారంగా కాకుండా ఒక అవకాశంగా చూడాలి. కొత్త విషయాలు నేర్చుకోవాలి, ప్రశ్నలు అడగాలి, ప్రపంచాన్ని తెలుసుకోవాలి. కేవలం పరీక్షల కోసం కాదు, జీవితాన్ని అర్థం చేసుకోవడానికి చదవాలి.

### ముగింపు

చదువు అంటే డబ్బు కాదు -- అది మనిషిని మనిషిగా మార్చే శక్తి. జ్ఞానం అనేది సంపద కంటే గొప్పది. డబ్బు జీవితాన్ని సౌకర్యవంతం చేస్తుంది, కానీ జ్ఞానం జీవితానికి అర్థం ఇస్తుంది.

అందుకే, మనం మన తరువాత తరాలకు చెప్పాల్సినది ఒక్కటే --

"చదువు డబ్బు సంపాదించడం కోసం మాత్రమే కాదు, జీవితం కోసం జ్ఞానం సంపాదించు."



చెనమల్లు
అశోక్ నాయుడు

# ప్రజల చేతిలో ప్రజాస్వామ్య ఆయుధం-సమాచార హక్కు చట్టం

(సి.హెచ్.ప్రతాప్)

**భారత ప్రజాస్వామ్య చరిత్రలో సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ఒక విప్లవాత్మక సంస్కరణగా గుర్తింపు పొందింది. 2005లో అమల్లోకి వచ్చిన ఈ చట్టం ఇటీవల 21 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు మరింత చేరువ చేయడం, పారదర్శకతను పెంపొందించడం, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో రూపొందించిన ఈ చట్టం కోట్లాది పౌరులకు ఒక శక్తివంతమైన సాధనంగా మారింది.**

ఆర్‌టీఐ చట్టం ద్వారా అనేక అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజా నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి వంటి అంశాలపై సాధారణ పౌరుడు కూడా ప్రశ్నించే హక్కును పొందాడు. ప్రభుత్వ నిర్ణయాలు, ఖర్చులు, ఒప్పందాల వివరాలను తెలుసుకునే అవకాశం లభించింది. ఎన్నికల బాండ్లు వంటి రాజకీయ నిధుల వ్యవస్థలపై కూడా పారదర్శకత కోసం ఆర్‌టీఐ కీలక పాత్ర పోషించింది. ప్రజాస్వామ్యంలో సమాచారం అందుబాటులో ఉండటం ఎంత ముఖ్యమో ఈ చట్టం నిరూపించింది.

అయితే రెండు దశాబ్దాల తర్వాత కూడా ఆర్‌టీఐ వ్యవస్థ పలు సమస్యలతో సతమతమవుతోంది. దేశవ్యాప్తంగా సమాచార కమిషన్లలో 4.1 లక్షలకుపైగా అప్పీలు పెండింగ్‌లో ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఒక్క ఏడాదిలోనే 2.4 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పెండింగ్ కేసుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంది. సమాచారం కోసం దరఖాస్తు చేసిన పౌరుడు నెలల తరబడి, కొన్నిసార్లు సంవత్సరాలపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల చట్టం ఉద్దేశించిన వేగవంతమైన సమాచార హక్కు దెబ్బతింటోంది.




కొంతమంది వ్యక్తులు ఆర్‌టీఐని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించే సందర్భాలు ఉండవచ్చు. అలాంటి దుర్వినియోగాన్ని అరికట్టడం అవసరమే. కానీ కొందరి చర్యల ఆధారంగా మొత్తం ఆర్‌టీఐ ఉద్యమాన్ని అనుమానంతో చూడడం సమంజసం కాదు. ప్రజా నిధులతో చేపట్టే పనుల పురోగతిని తెలుసుకోవడం ప్రతి పౌరుడి హక్కు. సమాచారం కోరే వ్యక్తుల ఉద్దేశాలపై అనవసర సందేహాలు వ్యక్తం చేయడం నిజాయితీగా ప్రశ్నించే పౌరులను నిరుత్సాహపరచే ప్రమాదం ఉంది.

ఆర్‌టీఐ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కొన్ని కీలక చర్యలు అవసరం. సమాచార కమిషన్లలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. సరైన కారణం లేకుండా సమాచారం నిరాకరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అధికారులకు చట్టంపై నిరంతర శిక్షణ ఇవ్వాలి. అలాగే అవినీతి, అక్రమాలను బయటపెట్టే సమాచార హక్కు కార్యకర్తలు, విజిల్‌బ్లోయర్లకు తగిన రక్షణ కల్పించాలి.

డిజిటల్ యుగంలో సమాచార హక్కు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వ శాఖలు స్వచ్ఛందంగా ఎక్కువ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచితే ఆర్‌టీఐ దరఖాస్తుల సంఖ్య కూడా తగ్గుతుంది. సాంకేతికతను సమర్థంగా వినియోగించడం ద్వారా పారదర్శకతను పెంచడంతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని కూడా మెరుగుపరచవచ్చు.


ప్రజాస్వామ్యంలో పారదర్శకత ఒక విలాసం కాదు, అది ప్రాథమిక అవసరం. సమాచారం అందుబాటులో ఉన్నప్పుడే ప్రజల విశ్వాసం పెరుగుతుంది. 21 ఏళ్ల తర్వాత కూడా ఆర్‌టీఐ చట్టం తన ప్రాముఖ్యతను కోల్పోలేదు. అయితే దాని అసలు లక్ష్యాలు పూర్తిగా నెరవేరాలంటే వ్యవస్థ మరింత వేగవంతంగా, సమర్థవంతంగా పనిచేయాలి. అప్పుడే సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి నిజమైన రక్షణ కవచంగా నిలుస్తుంది.

## ఏ నక్షత్రాన పుష్పవతి అయితే

# ఫలితాలు ఎలా ఉంటాయి

ఒకసారి పరిశీలిద్దాం!!

(పుట్టా శ్రీనివాసరావు)



హిందూ సాంప్రదాయంలో, జ్యోతిషశాస్త్రంలో అమ్మాయి ప్రథమ రజస్వల (పుష్పవతి) అయిన సమయానికి చాలా ప్రాధాన్యత ఇస్తారు. ఆ సమయంలో ఉన్న తిథి, వారం, నక్షత్రం, వర్జ్యాది దోషాలను బట్టి ఆమె భవిష్యత్తు ఎలా ఉంటుందో విశ్లేషిస్తారు. నక్షత్రాల రీత్యా పుష్పవతి అయితే కలిగే సాధారణ ఫలితాలు ఎలా ఉంటాయో జ్యోతిష్య ప్రవీణ సర్వేస్ కోరుకొండ మాటల్లో వినండి

ఉత్తమమైన నక్షత్రాలు (శుభ ఫలితాలు ఇచ్చేవి)

ఈ నక్షత్రాలలో పుష్పవతి అయితే ఆ అమ్మాయికి ఐదవతనం (దీర్ఘ సుమంగళి యోగం), సుగుణాలైన పిల్లలు, సంపద, సమాజంలో మంచి గౌరవం లభిస్తాయని నమ్ముతారు. అవేంటో చూద్దాం.. రోహిణి, మృగశిర, ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, అనురాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి: ఈ నక్షత్రాలు చాలా శ్రేష్ఠమైనవి. సౌభాగ్యం, సద్గుణాలు, ధనలాభం సుఖసంతోషాలను ఇస్తాయి. అశ్విని, పుష్యమి, హస్త: ఇవి కూడా శుభప్రదమైనవే. ఉత్తమ సంతానాన్ని, ఆనందకరమైన వైవాహిక జీవితాన్ని ప్రసాదిస్తాయి. మధ్యమ నక్షత్రాలు (సాధారణ ఫలితాలు) ఈ నక్షత్రాలలో పుష్పవతి అయితే ఫలితాలు మిశ్రమంగా (సగం మంచి, సగం సాధారణంగా) ఉంటాయి. శాంతి పూజలు చేయడం ద్వారా దోష నివారణ జరుగుతుంది. కృత్తిక, పునర్వసు, విశాఖ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర: ఇవి మధ్యమ ఫలితాలను ఇస్తాయి. జీవితంలో కొద్దిగా ఒడిదుడుకులు ఉన్నప్పటికీ, కాలక్రమేణా సర్దుకుంటాయి. అశుభ నక్షత్రాలు (దోష పూరితమైనవి - శాంతి అవసరం) ఈ నక్షత్రాలలో పుష్పవతి అయినప్పుడు శాస్త్రోక్తంగా నక్షత్ర శాంతి పూజలు లేదా హోమాలు జరిపించడం మంచిది. భరణి: ఆందోళనలు, ఆరోగ్య సమస్యలు లేదా ఆస్తి నష్టం కలిగించే అవకాశం ఉంటుంది. ఆర్ద్ర: కోప స్వభావం, జీవితంలో కష్టాలు ఎదురవ్వడం. ఆశ్లేష: దీనిని సర్పాధిపత్య నక్షత్రం అంటారు. ఇది మానసిక ఆందోళనలను, అత్తగారి పక్షాన ఇబ్బందులను సూచిస్తుంది (విశేష శాంతి అవసరం). మఖ: పితృ దోష సూచన లేదా కుటుంబంలో పెద్దలకు ఇబ్బందులు రావచ్చు. పూర్వఫల్గుణి (పుబ్బ): ఆటంకాలు, కలహాలు ఏర్పడే అవకాశం. జ్యేష్ఠ: భర్త లేదా భర్త అన్నగారికి (బావగారికి) అంత మంచిది కాదు అంటారు. మూల: మామగారికి లేదా వంశ వృద్ధికి కొన్ని అడ్డంకులు రావచ్చు. ఒకవేళ అమ్మాయి పైన పేర్కొన్న అశుభ లేదా మధ్యమ నక్షత్రాలలో పుష్పవతి అయితే కంగారు పడాల్సిన అవసరం లేదు. నక్షత్ర శాంతి: రజస్వల అయిన 11వ రోజున లేదా శుభ ముహూర్తంలో ఆ నక్షత్రానికి సంబంధించిన అధిపతికి జప, హోమ, దానాలు (నక్షత్ర శాంతి) జరిపించడం ద్వారా దోషాలు తొలగిపోతాయి. దానం: గోదానం, వస్త్రదానం, లేదా సుమంగళీ పూజలు చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి.

# అభివృద్ధి గమ్యస్థానం భీమిలి





### రెండేళ్లలో రూ.2,600 కోట్ల పనులు: గంటా

**సాగర్ నగర్, జూన్ 18(:జయ జయహే)**

అభివృద్ధికి గమ్యస్థానమైన భీమిలి వైపు ప్రపంచమంతా చూస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రుషికొండ ఏ 1 కన్వెన్షన్ లో గురువారం జరిగిన “2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం” సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువత ఐటీ ఉద్యోగాల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేస్తామన్నారు. విశాఖలో పని చేయడానికి కాగ్నిజెంట్ సంస్థ ఆసక్తి వ్యక్తీకరణ కోరగా హైదరాబాద్ శాఖలో 1,500 మంది దరఖాస్తు చేసుకుని స్వస్థలానికి వచ్చారని గుర్తు చేశారు. భవిష్యత్ లో ఇతర రాష్ట్రాల ఐటీ నిపుణులు ఉద్యోగాల కోసం విశాఖ వస్తారన్నారు. 2014-19లో 38 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించిన భీమిలిని రూ.4,700 కోట్లతో అభివృద్ధి చేశానని, 2024 లో 93 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చినందుకు కృతజ్ఞతగా అంతకు మించిన అభివృద్ధి చేస్తానన్నారు. రెండేళ్లలో నియోజకవర్గంలో రూ. 2,600 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. విద్యా శాఖ మంత్రిగా గతంలో భీమిలికి ఐ.ఐ.ఎం. తెచ్చేలా సీఎం చంద్రబాబును ఒప్పించానని, ఈసారి ప్రపంచం మొత్తం చూసేలా గూగుల్ డేటా సెంటర్ ను ఆయన విశాఖకు తీసుకువచ్చారని తెలిపారు. ఇటీవల తాను యూరోప్ వెళ్లినప్పుడు విశాఖపట్నం పేరు చెబితే గూగుల్ డేటా సెంటర్ ప్రాంతమని అక్కడి వారు గుర్తించారన్నారు. ఇలాంటి పెట్టుబడులతో చరిత్రలో నిలిచిపోతామని పేర్కొన్నారు. వచ్చే 2 ఏళ్లలో అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువ చేస్తామని చెప్పారు. పనిచేసే ప్రభుత్వానికి రెండు, మూడు దఫాలు అవకాశమిస్తే ఆంధ్ర భవిష్యత్ అద్భుతంగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న పద్మనాభం ఘాట్ రోడ్డు, పాండ్రంగి బ్రిడ్జి, చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు గడిచిన రెండేళ్లలో అమల్లోకి తీసుకురాగలిగామని తెలిపారు. పెన్షన్ పెంపు, అమ్మఒడి చెల్లింపులలో ప్రజలను వంచించిన జగన్మోహన్ రెడ్డి, సూపర్ సిక్స్ మోసమని తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, లొడగల కృష్ణ, చక్రవర్తి, శాఖారి శ్రీనివాస్, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాటతీరు మార్చుకోవాలి

### వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి గంగాధరరావు

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌ను ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి గంగాధరరావు విమర్శించారు. స్థానిక కంబాలచెరువు మెగా ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో పరస్పర గౌరవం అవసరమని, వ్యక్తిగత విమర్శలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.మోరంపూడి ఫ్లైఓవర్, వీఎల్‌పురం మల్టీపర్పస్ స్టేడియం, రాజమహేంద్రవరం విమానాశ్రయం, రైల్వే స్టేషన్ అభివృద్ధి, రివర్‌ఫ్రంట్, బీసీ భవన్ వంటి పలు అభివృద్ధి పనులకు మాజీ ఎంపీ మార్గాని భరత్ కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చారని తెలిపారు. ఆ నిధులతో చేపట్టిన పనులను తమ ఘనతగా చెప్పుకోవడం సరికాదన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నగరానికి ఏయే అభివృద్ధి పనులు తీసుకొచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను డిమాండ్ చేశారు.వైసీపీ నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. గతంలో వైసీపీ నిర్వహించిన కార్యక్రమాల సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఇబ్బందులు సృష్టించిన విషయాన్ని గుర్తుచేశారు. రాజకీయ ప్రత్యర్థులపై కేసుల విషయంలోనూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు.మైనార్టీ సెల్ నాయకుడు ఎండీ అమీర్ పాషా మాట్లాడుతూ కంబాలచెరువు పార్కు నిర్వహణపై అధికార పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వైసీపీ హయాంలో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కును అభివృద్ధి చేశామని, ప్రస్తుతం అక్కడ చెత్త పేరుకుపోయినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వెంటనే పార్కు పరిశుభ్రత, నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సప్పా ఆదినారాయణ, నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, రొక్కం త్రినాథ్, రేగుళ్ల నాని, దాది గౌరీశంకర్, రొక్కం వంశీ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## యూఎఫ్ఎస్ డేటా ధృవీకరణను గడువులోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**



తూర్పుగోదావరి జిల్లాలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే డేటా ధృవీకరణ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె ఈ మేరకు సూచనలు జారీ చేశారు.జూన్ 18న జిల్లాలోని అన్ని స్వర్ణ గ్రామాలు, వార్డుల్లో యూఎఫ్ఎస్ సోషల్ ఆడిట్ డేటాను ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించినట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 19న గ్రామ, వార్డు సభలను నిర్వహించి డేటా ధృవీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే జూన్ 19 నుంచి 24 వరకు ప్రజలు తమ కుటుంబ వివరాలకు సంబంధించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అందిన వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు.డేటా ధృవీకరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కుటుంబ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా స్వర్ణ గ్రామ/వార్డు అధికారిణి కె. రత్న కుమారి మాట్లాడుతూ, గ్రామాలు మరియు వార్డుల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా యూఎఫ్ఎస్ ధృవీకరణ కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.




## మద్యం తాగమని ప్రోత్సహిస్తున్న విశాఖ ఎంపీ, గీతం విద్యాసంస్థల అధినేత శ్రీ భరత్

**విశాఖపట్నం జిల్లా (జయ జయహే)**

మద్యం తాగితే తప్పేముంది, ప్రజలు మద్యం తాగకపోతే ప్రభుత్వానికి ఆదాయం ఎలా వస్తుంది, ఎక్కడి నుండి వస్తుంది, అని ప్రముఖ విద్యాసంస్థల అధినేత, పార్లమెంట్ సభ్యుడు అయ్యుండి మాట్లాడడం తన వ్యక్తిత్వం, సంస్కారం ఏటోవంటిదో తెలుస్తుంది ఇటువంటి వ్యక్తులునా ప్రజ ప్రతినిధిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నుకున్నామా ప్రజలు సిగ్గు పడే స్థాయికి విశాఖ పార్లమెంట్ సభ్యుడు గీతం విద్యాసంస్థల,విద్య నేర్పించే అధినేత శ్రీ భరత్ ఇంత దిగజారుడు స్వభావం వ్యక్త. ఎంపీ శ్రీ భరత్ వ్యాఖ్యలతో విశాఖ నగర ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రేపటి రోజు విశాఖ నగరాన్ని ఏ విధంగా మారుస్తారేమో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. విశాఖ నగర ప్రజలందరూ బీచ్ సాక్స్ కు వ్యతిరేకంగా పోరాటంలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసి విశాఖ నగరాన్ని కూటమి ప్రభుత్వం నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని . విశాఖ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) పిలుపునిచ్చింది మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం జి. ఓ.363 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్ ఎన్ మాధవి , జిల్లా కార్యదర్శి మై మాధవి , జిల్లా ఉపాధ్యక్షురాలు బి పద్మ , మొదలగు వారు పాల్గొన్నారు.




## మినీ గోకులం షెడ్ల అవినీతిపై విచారణ జరపాలి

**సింగనమల (జయ జయహే )**

సింగనమల మండలంలో మినీ గోకులం షెడ్ల నిర్మాణాలు పూర్తికాకుండానే బిల్లులు మంజూరు చేయడం, ఉపాధి హామీ పథకంలో ఫేక్ హాజరులు నమోదు చేసి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు.సింగనమల సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ, మండలంలో 224 మినీ గోకులం షెడ్లలో అనేక చోట్ల నిర్మాణాలు పూర్తికాకుండానే చెల్లింపులు జరిగాయని ఆరోపించారు. అలాగే ఉపాధి హామీ పథకంలో ఫేక్ మస్టర్లు, అక్రమ చెల్లింపులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మధు యాదవ్, మునిస్వామి, రామసుబ్బారెడ్డి, ఆదినారాయణ, నాగరాజు, కోనప్ప, లక్ష్మయ్య, మసూద్ వలి తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర పథకాలతో ఆర్థిక భద్రతే లక్ష్యం

### మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పాలడుగుల శ్రీవిద్య

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పాలడుగుల శ్రీవిద్య ఆధ్వర్యంలో బీజేపీ మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా సంయుక్తంగా “జనకళ్యాణ్” కార్యక్రమాన్ని నిర్వహించాయి. కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పొదుపు, బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఉచిత నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా పాలడుగుల శ్రీవిద్య మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల ఆర్థిక భద్రత కోసం అనేక సంక్షేమ, పొదుపు పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు, రైతులు, వృద్ధులు మరియు మధ్యతరగతి కుటుంబాలు ఈ పథకాల ద్వారా ప్రయోజనం పొందవచ్చని వివరించారు. శిబిరంలో సుకన్య సమృద్ధి యోజన, సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్సీ), కిసాన్ వికాస్ పత్ర, పోస్ట్ ఆఫీస్ టర్మ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ వంటి పథకాల వివరాలను అధికారులు, పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. ప్రత్యేకంగా బాలికల భవిష్యత్ విద్య, వివాహ అవసరాల కోసం ఉపయోగపడే సుకన్య సమృద్ధి యోజనపై మహిళా మోర్చా నేతలు అవగాహన కల్పించారు. చిన్న మొత్తాల్లో పొదుపు చేసి భవిష్యత్‌లో ఆర్థిక భద్రత పొందే అవకాశాలను ప్రజలకు తెలియజేశారు. శిబిరానికి మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమాచారం తెలుసుకుని నమోదు చేసుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

## రంప ఎర్రంపాలెంలో ముగ్గురు మైనర్ బాలికలు అదృశ్యం

### పోలీసులు ముమ్మర దర్యాప్తు

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ముగ్గురు మైనర్ బాలికలు అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఒకేసారి ముగ్గురు బాలికలు కనిపించకుండా పోవడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలికల ఆచూకీ కోసం బంధువులు, గ్రామస్తులు స్వయంగా గాలింపు చేపట్టినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నార్త్ డీఎస్పీ చిట్టపులి జీవన స్వయంగా విచారణను పర్యవేక్షిస్తున్నారు. బాలికలు స్వచ్ఛందంగా వెళ్లారా, ఎవరైనా ప్రలోభపెట్టి తీసుకెళ్లారా, లేక మరేదైనా కారణం ఉందా అనే కోణాల్లో పోలీసులు విచారణ సాగిస్తున్నారు.బాలికల కదలికలపై సమాచారం సేకరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గ్రామంతో పాటు సమీప ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అవసరమైన చోట్ల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ, బాలికలతో చివరిసారిగా మాట్లాడిన వ్యక్తుల వివరాలను సేకరిస్తున్నారు. మొబైల్ ఫోన్ వినియోగం, పరిచయస్తుల వివరాలు, ఇతర ఆధారాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఒకేసారి ముగ్గురు మైనర్ బాలికలు అదృశ్యం కావడం వల్ల గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది. బాలికల ఆచూకీ త్వరగా కనుగొని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కేసును అత్యంత ప్రాధాన్యంతో తీసుకున్న పోలీసులు త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. బాలికల ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## రెడ్‌బుక్ పాలనలో ప్రజాస్వామ్యానికి ముప్పు

### వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**



రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలనకు బదులుగా “రెడ్‌బుక్ రాజ్యాంగం” అమలవుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తీవ్ర విమర్శలు చేశారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణ లాకప్ డెత్ ఘటన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.గురువారం రాజమండ్రి లోని తన కార్యాలయంలో జక్కంపూడి రాజా విలేకరులతో మాట్లాడుతూ......ప్రజల ప్రాణాలు, హక్కులను కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు లోనై వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో కలుగుతోందన్నారు. సాయికృష్ణ మృతి ఘటనపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఈ కేసులో పూర్తి నిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.లాకప్‌లో వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి నిష్పక్షపాత విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధ్యులెవ్వరైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలను రక్షించాల్సిన వ్యవస్థలు భయాందోళనలు కలిగించే స్థితికి చేరుకోవడం ఆందోళనకరమన్నారు.రాష్ట్రంలో చట్ట పరిపాలన బలహీనపడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యవహరించాలని సూచించారు. సాయికృష్ణ కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని జక్కంపూడి రాజా స్పష్టం చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# అలరించిన లవకుశ





**విశాఖపట్నం (జయ జయహే)**

సురభి నాటకోత్సవలలో లవకుశ నాటకం ఆహుతులను అలరించింది. కళాభారతి వేదికగా భానోదయ నాట్యమండలి (సురభి) వారు గురువారం లవకుశ నాటకాన్ని ప్రదర్శించారుఎ ఈ కార్యక్రమానికి అతిథులుగా కళాభారతి అధ్యక్షులు ఎమ్మెస్ ఎన్ రాజు, కార్యదర్శి రాంబాబు, నగర మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, రిటైర్డ్ లేబర్ కమిషనర్ డి.ఆర్.కె. రావు, వండర్ కిడ్స్ విద్యా సంస్థల అధినేత మళ్ల రామనాయుడు, ఆంధ్ర విశ్వ కళాపరిషత్ రంగస్థల విభాగం సీనియర్ అధ్యాపకులు డాక్టర్ భాస్కరరావు మరపట్ల, ఉత్తరాంధ్ర రంగస్థల కళాకారుల సంఘం కార్యదర్శి వంకాయల మారుతి ప్రసాద్ రావు, ఆర్కే హాస్పిటల్స్ అధినేత కృష్ణమూర్తి, నటరాజ్ నాట్యమండలి అధినేత పరమేశ్వర రావు, ప్రముఖ రంగస్థలం నటులు రచయిత కొరిటాల ప్రభాకర్ రావు అతిథులుగా హాజరయ్యారు ప్రముఖ రంగస్థలం కళాకారుని శివజ్యోతి సంధానకర్తగా వ్యవహరించారు. భానోదయ నాట్యమండలి అధ్యక్షులు ఆర్. నాగబాబు, కార్యదర్శి ఆర్ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు మధుసూదనరావు, కోఆర్డినేటర్ భాను ప్రసాద్ జ్యోతి ప్రదీపన కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నాగనబోయిన నాగేశ్వరరావు వ్యాఖ్యతగా వ్యవహరించారు.

**లవకుశ (పౌరాణిక నాటకం).... దర్శకత్వం : ఆర్.నాగబాబు**

నాటకం శ్రీరామ పట్టాభిషేక (కొత్త రాజుకు అభిషేకం చేసే కార్యక్రమం)తో ప్రారంభమవుతుంది. శ్రీ రాముడు అయోధ్య రాజ్యాన్ని శాంతితో పరిపాలిస్తాడు. రాక్షసులు కరాళ మరియు శూర్పణఖ రాక్షస రాజు రావణుడి బంధంలో పన్నెండు నెలలు గడిపినప్పటి నుండి రాణి సీత యొక్క పవిత్రతను ప్రశ్నించే నాటకాన్ని కుట్ర చేస్తారు.

శ్రీరాముడు, తన అన్ని సూత్రాలతో, ఆదర్శ పురుషునిగా ప్రవర్తించడానికి, ఆ సమయంలో గర్భవతిగా ఉన్న తన భార్యను బహిష్కరించడం ద్వారా వేదనను తానే ఎదుర్కొంటాడు.

సీత, తన భర్త ఆజ్ఞలను పాటించాలని ఒప్పించి, అడవికి వెళ్లి వాల్మీకి మహర్షి వద్ద రక్షించబడుతుంది. ఆమె లావా మరియు కుశ అనే ఇద్దరు కవలలకు జన్మనిస్తుంది. కవల సోదరులు వాల్మీకి మహర్షి నీడలో పెరిగారు మరియు యుద్ధ కళలతో పాటు లలిత కళలలో ప్రావీణ్యం సంపాదించారు.

శ్రీరాముడు తన రాజ్యాధికారంలో భాగంగా అశ్వమేధ యాగం (గుర్రంతో చేసే గొప్ప ఆచారం) చేయాలని ప్లాన్ చేశాడు. అశ్వమేధ యాగానికి విముక్తి పొందడానికి శిక్షణ పొందిన మంచి గుర్రం అవసరం, మరియు గుర్రం తన మార్గాన్ని రూపొందించినప్పుడు, రాజు ఆ మార్గంలో ఐక్యతను తీసుకురావడానికి భూమిని స్వాధీనం చేసుకోవలసి వచ్చింది.

కవల సోదరులు గుర్రాన్ని పట్టుకుని, గార్డులతో పోరాడటానికి సిద్ధంగా ఉన్నారు. కవల సోదరులు యుద్ధ కళలో వారి నైపుణ్యంతో దాదాపు అన్ని గార్డ్‌లను గెలుస్తారు. చివరగా శ్రీ రాముడు ఆచారాన్ని కొనసాగించడానికి గుర్రాన్ని వెనక్కి తీసుకు వస్తాడు. పిల్లలతో వాదనలో తన సహనాన్ని కోల్పోయిన రాముడు పిల్లలపై యుద్ధాన్ని ప్రారంభించబోతున్నాడు. అప్పుడు, ఊహించని సంఘటనలతో, కవల సోదరులు తన కుమారులేనని రాముడు తెలుసుకుంటాడు.

సీత, తన కొడుకులను వారి తండ్రి వద్ద విడిచిపెట్టిన తర్వాత, భూమిలోకి అదృశ్యమవుతుంది. తన భార్యను కోల్పోవడంతో కృంగిపోయిన రాముడు, తన కుమారులను అయోధ్యకు రాకుమారులుగా నియమించి, తన అవతారాన్ని పూర్తి చేస్తాడు.

# వైసీపీ నేత పీతా రామకృష్ణపై పీడీ యాక్ట్





## అక్రమ కేసులతో మనోధైర్యం దెబ్బతీయలేరు

## మాజీ ఎంపీ భరత్ హెచ్చరిక

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

వైసీపీ నగర బీసీ అధ్యక్షుడు పీతా రామకృష్ణపై పీడీ చట్టం ప్రయోగించడాన్ని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్రంగా ఖండించారు. రామకృష్ణను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించే క్రమంలో, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆయన కుటుంబ సభ్యులను, పార్టీ శ్రేణులను పరామర్శించిన భరత్.. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ, వైసీపీ నాయకులు, కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకే కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఇది స్థానిక 'ఈవీఎం ఎమ్మెల్యే' పన్నిన కుట్రలో భాగమేనని ఆయన ఆరోపించారు. రామకృష్ణపై ఉన్న పాత కేసులను సాకుగా చూపి, పీడీ యాక్ట్ కింద అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తూ, ప్రజాస్వామ్యయుతంగా నిరసనలు తెలిపినందుకే ఆయనను టార్గెట్ చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమాల్లో వైసీపీ శ్రేణులు చురుగ్గా పాల్గొంటున్నారనే అక్కసుతో, కీలక నేతలను భయభ్రాంతులకు గురిచేసేలా కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. అధికారం శాశ్వతం కాదని, ఓడలు బండ్లు.. బండ్లు ఓడలు అవ్వడం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వ అండతో కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరును గమనిస్తున్నామని, తమ ప్రభుత్వం వచ్చాక ఈ అక్రమాలకు పాల్పడిన వారందరికీ అసలుతో పాటు వడ్డీ కూడా చెల్లిస్తామని ఘాటుగా వ్యాఖ్యానించారు. 40వ వార్డులో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి, ఒక వర్గం వారు సవాల్ విసరడం వల్లే రామకృష్ణ అక్కడికి వెళ్లారని, ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని భరత్ గుర్తుచేశారు. ఈ అరెస్టులు పార్టీ పోరాట పటిమను ఏమాత్రం తగ్గించలేవని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర నాయకులు, మహిళా విభాగం నాయకులు , పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా నైపుణ్యాభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం

## వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు (జయ జయహే)**

కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ నగరంలో గల పేద, మధ్య తరగతి మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణా తరగతులు నిర్వహిస్తూ మహిళా సాధికారతకై చేస్తున్న కృషి అభినందనీయమని, మహిళా నైపుణ్యాభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీ గుంటూరులో కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన 5వ ఉచిత టైలరింగ్ శిక్షణా శిబిరాన్ని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గత 16 నెలల వ్యవధిలో 175 మందికి టైలరింగ్ లో ఉచిత శిక్షణ కల్పించి, మహిళలు వాళ్ల కాళ్లపై నిలబడేలా తోడ్పాటును అందించడం అభినందనీయమని, ఉచిత టైలరింగ్ శిక్షణతో పాటు ఫంక్షన్లలో మిగిలిన ఆహారాన్ని సేకరించి అన్నార్థులకు పంచి పెట్టడం, అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించటం లాంటి ప్రజాహిత కార్యక్రమాలు కోవిడ్ ఫైటర్స్ నిర్వహిస్తుందని అభినందించారు. నగరంలో గల సేవా తత్పరులు, స్వచ్ఛంద సంస్థలు ఏకత్రాటిపైకి వచ్చి కలిసి పని చేస్తే పేదరికాన్ని, ఆర్థిక అసమానతలను అధిగమించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. నగరంలోని పౌర సంస్థలు సమిష్టిగా కృషిచేసి నిరుపేదరికాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.



నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్ ప్రసంగిస్తూ ఈ ఉచిత శిక్షణలో పాల్గొననున్న మహిళలందరూ శ్రద్ధగా టైలరింగ్ నేర్చుకుని, స్వయం ఉపాధి పొంది, తమ కుటుంబంతో పాటు సాటి మహిళలకు అండగా నిలవాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

చేయూత ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు టి. ధనుంజయ రెడ్డి .

కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు పఠాన్ అల్లాబక్షు ప్రసంగిస్తూ రానున్న రోజుల్లో ఏకకాలంలో 300 మంది మహిళలకు టైలరింగ్ లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు, తమ సంస్థకు సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థలకు, విరాళాల అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

టైలరింగ్ శిక్షకురాలు ఆయేషా, పఠాన్ హుస్సేన్ శిక్షణా తరగతులకు హాజరైన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గుంటూరు నగరంలో గత 6 సంవత్సరాలుగా 6 వేల మందికి పైగా అభాగ్యుల, అనాథల శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించడం, లక్షలాదిమంది అన్నార్థులకు భోజన సదుపాయం కల్పించడం, 175 మంది పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ అందిస్తున్న కోవిడ్ ఫైటర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పఠాన్ అల్లాబక్షును పౌర సంస్థలు సత్కరించి అభినందించాయి.



## దివంగత జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

**కొయ్యూరు : (జయ జయహే )న్యూస్ జూన్ 19.**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలానికి చెందిన దివంగత జడ్పీటీసీ వారా నూకరాజు కుటుంబాన్ని అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మడి తనుజా రాణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కొయ్యూరు మండలం,రాజేంద్రపాలెం గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన బస్సు షెల్టర్‌ను దివంగత జడ్పీటీసీ వారా నూకరాజు స్మారకార్థం అంకితం చేయడంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కొయ్యూరు మండలంలో వరుసగా మూడు సార్లు జడ్పీటీసీ సభ్యునిగా ప్రజల ఆశీర్వాదాలతో ఎన్నికై, గిరిజన ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు వారా నూకరాజు అని గుర్తు చేసుకున్నారు. ప్రజా సేవనే ధ్యేయంగా తీసుకుని అనేక గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేసిన ఆయన సేవలను గుర్తిస్తూ బస్సు షెల్టర్‌కు ఆయన పేరు అంకితం చేయడం తమ కుటుంబానికి గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం, పార్టీ నాయకత్వం అందించిన ఈ గౌరవం తమ కుటుంబానికి మరింత ధైర్యాన్ని, ఆనందాన్ని కలిగించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ముఖ్యంగా ఎంపీ గుమ్మడి తనుజా రాణి స్వయంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించడం, వారి సేవలను స్మరించుకోవడం పట్ల వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ నేమని నూకాలమ్మ, బిత్తిరి కళ్యాణ్, వైఎస్సార్సీపీ మండల కార్యదర్శి వారా నూకరాజు (పండు), నేమలి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.




## బాబా గుడిలో అన్నదాన మహోత్సవం

**కొయ్యూరు : (జయ జయహే )న్యూస్ జూన్ 19.**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం స్థానిక బాబా గుడి ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. సుమారు 500 మందికి పైగా భక్తులు, స్థానికులు, పేదలు ఈ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిరంతరాయంగా అన్నదానం కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ సిబ్బంది, స్థానిక వాలంటీర్లు స్వయంగా వడ్డన సేవలో పాల్గొని భక్తులకు అన్నం, పప్పు, కూరలు, పులుసు, పెరుగు వడ్డించారు. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం పోలీసు విధుల్లో ఒక భాగం. బాబా ఆశీస్సులతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం మా అదృష్టం. ప్రతి ఒక్కరూ కడుపునిండా భోజనం చేసి సంతోషంగా వెళ్లడం చూసి మేము సంతృప్తి చెందాం అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ అక్రమ అరెస్ట్

### కూటమి ప్రభుత్వ తుగ్లక్ చర్యలపై తీవ్ర ఆగ్రహం: పెంద్ర వీరన్న



మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కారుమూరి వెంకట నాగేశ్వరరావు కుమారుడు, కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ను కూటమి ప్రభుత్వం అక్రమంగా, ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు. ఆ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్. ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న ఒక ప్రకటన విడుదల చేశారు హైదరాబాదులో కారుమూరు సునీల్ కుమార్ అరెస్ట్ పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యేనని స్పష్టమవుతోందిని..రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనబెట్టి, కేవలం ప్రతిపక్ష నేతలను, వారి కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేస్తోంది. చట్టాన్ని, రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టుని పెంద్ర వీరన్న అన్నారు.

**ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ నాటకాలు:**

ప్రజల నుండి వస్తున్న తీవ్ర వ్యతిరేకతను తట్టుకోలేకనే కూటమి ప్రభుత్వం ఇలాంటి డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందిని. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ పై అక్రమ కేసులు బనాయించి అడ్డగోలుగా అరెస్ట్ చేశారని.

**ప్రజలే బుద్ధి చెబుతారు:**

ఇలాంటి బెదిరింపులకు, అక్రమ కేసులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదుని. వీరన్న అన్నారు.కక్షసాధింపు చర్యలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని. చట్టంపై, న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ఈ అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా న్యాయపోరాటంతో పాటు, ప్రజాక్షేత్రంలోనూ కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎండగడతాం.


తక్షణమే కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని పెంద్ర వీరన్న డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వీరన్న హెచ్చరించారు

# నిర్వహణ నైపుణ్యాల పెంపే 'సీఓఈఈటి' లక్ష్యం

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం, జూన్ 18, జయ జయహే**

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో ఈ నెల 15 నుండి 19 వరకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫైనాన్స్ అండ్ మేనేజీరియల్ అకౌంటింగ్ శిక్షణ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పాల్గొని శిక్షణార్థులతో మమేకమయ్యారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి చెందిన ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఎనఆరఈడీ క్యాప్ సంస్థల అధికారులు, ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, ఇంధన రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులు, ముఖ్యంగా ఎనర్జీ ట్రాన్సిషన్ నేపథ్యంలో ఉద్యోగులు నిరంతర అధ్యయనం, నూతన పరిజ్ఞానంపై అవగాహన, నిర్వహణ నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక నిర్వహణ, నాయకత్వ లక్షణాల అభివృద్ధి ద్వారా సంస్థల పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ రంగం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగులను తీర్చిదిద్దేందుకు సీఓఈఈటి ద్వారా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఐఐఎం విశాఖపట్నానికి చెందిన అధ్యాపకులు డా. వికాస్ సంగ్వాన్, డా. తమలి చక్రబర్తి ప్రోగ్రామ్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తూ శిక్షణ అందిస్తున్నారు.



**నిర్వహణ నైపుణ్యాల పెంపే 'సీఓఈఈటి' లక్ష్యం-**

**ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి**

విశాఖపట్నం, జూన్ 18, జయ జయహే : సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో ఈ నెల 15 నుండి 19 వరకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫైనాన్స్ అండ్ మేనేజీరియల్ అకౌంటింగ్ శిక్షణ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పాల్గొని శిక్షణార్థులతో మమేకమయ్యారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి చెందిన ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఎనఆరఈడీ క్యాప్ సంస్థల అధికారులు, ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, ఇంధన రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులు, ముఖ్యంగా ఎనర్జీ ట్రాన్సిషన్ నేపథ్యంలో ఉద్యోగులు నిరంతర అధ్యయనం, నూతన పరిజ్ఞానంపై అవగాహన, నిర్వహణ నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక నిర్వహణ, నాయకత్వ లక్షణాల అభివృద్ధి ద్వారా సంస్థల పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ రంగం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగులను తీర్చిదిద్దేందుకు సీఓఈఈటి ద్వారా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఐఐఎం విశాఖపట్నానికి చెందిన అధ్యాపకులు డా. వికాస్ సంగ్వాన్, డా. తమలి చక్రబర్తి ప్రోగ్రామ్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తూ శిక్షణ అందిస్తున్నారు.

# జగన్‌కు అభివృద్ధి చూపిస్తాం

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని డబుల్ ఇంజిన్ సర్కారు సమన్వయంతో రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించగలిగామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో గురువారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, రాష్ట్రానికి ఇప్పటికే రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.

రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి ఐసీఏఆర్ -- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కమర్షియల్ అగ్రికల్చర్ కార్యక్రమంలో పాల్గొన్న మాధవ్, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, పరిశోధనల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం కోటగుమ్మం సెంటర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా, పోస్టల్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాల నమోదు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పీవీఎన్ మాధవ్, రాష్ట్రంలో పెట్టుబడులు కేవలం ఒప్పందాలకే పరిమితం కాలేదని, పరిశ్రమల స్థాపనతో పాటు ఉత్పత్తి కార్యకలాపాలు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. డిఫెన్స్ రంగంలోనే రూ.1.74 లక్షల కోట్ల



పెట్టుబడులు వచ్చినట్లు చెప్పారు. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్ల నిధులు అందించిందని, గోదావరి నదిని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇప్పటికే రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న విమర్శలను ఖండించిన ఆయన, "జగన్ మాతో వస్తే రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూపిస్తాం" అన్నారు. నిరాశ, రాజకీయ సంచలనం కోసమే జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. డీఎస్సీ నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని, అభ్యర్థుల నుంచి వచ్చిన ప్రతి అభ్యంతరంపై ప్రభుత్వం స్పందించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్కసారి కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఆరోపించారు. దేశాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పాలడుగుల శ్రీవిద్య, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు రూ. 1 కేటాయించని కూటమి సర్కార్ అవసరమా...!








## క్రిష్టియన్ మైనార్టీ సెల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ జాన్ వెస్లీ

**తిరుపతి, జూన్ 18, జయ జయహే**

ఎదుటివారు కష్టంలో ఉన్నప్పుడు వారిని ఆదుకునే విధానమే అసలైన నాయకత్వమని క్రిస్టియన్ మైనార్టీ సెల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ జాన్ వెస్లీ అన్నారు. తిరుపతి అర్బన్‌లోని క్రైస్ట్ చర్చ్ వెస్ట్ పారిస్ కాంపౌండ్‌లో గల స్టూడెంట్ మీటింగ్ హాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ తిరుపతి అర్బన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తిరుపతి అర్బన్ జిల్లా వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరవ ఆమోస్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడుతూ పార్టీని బూత్ లెవెల్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తయినప్పటికీ ఇంతవరకు క్రైస్తవుల సంక్షేమానికి ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేయలేని కూటమి సర్కార్ అవసరమా అని ప్రశ్నించారు. ఈ కూటమి ప్రభుత్వంలో క్రైస్తవుల మీద దాడులు హింస పెరిగిపోయిందని గతంలో ఎప్పుడు ఏ ప్రభుత్వంలో ఇలా జరగలేదన్నారు. ఒక్క క్రైస్తవ నాయకుడు కూడా నామినేటెడ్ పదవుల్లో నియామకం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమిప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పూర్తి స్థాయిలో పెరిగిపోయిందని అందువల్ల ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాల వివరాలను చాటి చెప్పాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రవి చంద్రారెడ్డి, జాన్సన్, భూపతి, రాజారావు, చంద్రశేఖర్ మరియు అధిక సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

**భూమనతో భేటీ..!**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఏపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ రాష్ట్ర పర్యటనలో భాగంగా చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డిని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ బలోపేతం చేయడానికి కావలసిన సూచనలు సలహాలు భూమన కరుణాకర్ రెడ్డి వివరించారు.

**జియో ప్రేయర్ హౌస్‌లో...!**

తిరుపతి జియో ప్రేయర్ హౌస్ లో తిరుపతి జిల్లా క్రైస్తవ నాయకుల వర్షిప్ ద లార్డ్ విత్ అనే అంశంపై జరిగిన సెమినార్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ పాల్గొన్నారు. జరిగింది. తిరుపతి జిల్లా పాస్టర్ ఫెడరేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ గమానియాల్ మార్టిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ మన అందరి పాపాల కోసం ఆయన శిలువ మీద మరణించడం జరిగిందని అందుకే క్రైస్తవ మతానికి ప్రపంచంలో అంత ప్రాచుర్యం ఉందని తెలిఫారు బిషప్ మార్టిన్ వందన సమర్పణ చేస్తూఈ సమావేశానికి విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సంఘ కాపరులు మరియు మత పెద్దలు పాల్గొన్నారు.


# ఎక్స్‌ట్రా కడితే....ఊరుకోం...!

### సింహాచలం బీఆర్‌టీఎస్ రోడ్డు నిర్మాణాల తనిఖీ..

### అక్రమ నిర్మాణాలను పరిశీలించిన దేవస్థానం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మధులత.. త్వరలో నోటీసులు జారీ....

### అక్రమ నిర్మాణాలకు అండగా రెవెన్యూ ఏఈఓ శ్రీనివాస్

**విశాఖపట్నం, జూన్ 18, జయ జయహే**



సింహాచలం బీఆర్‌టీఎస్ రోడ్డులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై దేవస్థానం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మధులత దృష్టి సారించారు. గత మూడు రోజులుగా జయ జయహే పత్రికలో దేవస్థానం భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. వీటిపై స్పందించిన డిప్యూటీ కలెక్టర్ మధులత రెవెన్యూ అధికారులను వెంటేసుకుని గురువారం సింహాచలం తొలి పావంచా నుంచి అడవివరం వెళ్లే దారి మధ్యలో ఉన్న నిర్మాణాలను పరిశీలించారు. ఎంత విస్తీర్ణం పోయింది..ఎంత నష్ట పరిహారం అందుకున్నారు...ఎంత విస్తీర్ణంలో ఇప్పుడు నిర్మాణం చేస్తున్నారు...టీడీఆర్‌ల పరిస్థితి,...ఎన్ని ఫోర్లు నిర్మాణం చేశారు...అనధికారికంగా ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనంగా కడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనధికారికంగా చేపడుతున్న నిర్మాణాలకు త్వరలోనే నోటీసులు ఇచ్చి వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఈ తనిఖీల విషయాన్ని ముందుగానే గ్రహించిన రెవెన్యూ ఏఈఓ పిల్లా శ్రీనివాస్ తన అనుయాయుల ద్వారా ఈ సమాచారాన్ని ముందుగానే భవన నిర్మాణదారులకు సమాచారం అందించినట్టు గుసగుసలాడుకుంటున్నారు. పైగా ఆమె త్వరలోనే బదిలీపై వెళ్లిపోతుందన్న ప్రచారం కూడా సదరు అధికారి అనుయాయులు చేస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆమె బదిలీపై వెళ్లిన తర్వాత కట్టుకుందురుగానీ...అప్పటి వరకూ కొద్ది రోజులు నిర్మాణాలను ఆపాలంటూ ఆయన చెబుతున్నట్టు నిర్మాణదారులు బాహాటంగానే చెబుతున్నారు. రెవెన్యూ విభాగంలో పాతుకుపోయిన ఓ ఎన్ఎంఆర్ ఉద్యోగి రెవిన్యూ లో ఏఈఓల గా పనిచేసిన వారందరికీ గూఢచారీగా వ్యవహరిస్తున్నారని వినికిడి. మహిళా అధికారికి సహకరించాల్సింది పోయి ఆమెపై అసత్య ప్రచారం రెవిన్యూలో అవినీతి అధికారి అనుచరులే చేస్తున్నారు. రెవిన్యూ విభాగం లో జరుగుతున్న వ్యవహారం మొత్తం దేవస్థానం ఈఓకి తెలిసినప్పటికి కళ్లప్పగించి చూస్తున్నారే గానీ వ్యవస్థను గాడిలో పెట్టే చర్యలు తీసుకోవడం లేదని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

# బెల్ట్ షాపులో మద్యం బాటిల్స్ స్వాధీనం

**చోడవరం జూన్ 18 జయ జయహే**



అనకాపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం చోడవరం మండలం లక్కవరం గ్రామంలో బెల్ట్ షాప్స్ పై దాడులు నిర్వహించి 7 మద్యం బాటిల్స్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు ఈ కేసుకు సంబంధించి దేవుళ్ళ నాయుడు ను అరెస్టు చేశారు ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ - ఇన్స్పెక్టర్ కే హనుమంతు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

### వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ అధ్యక్షులు కేకే రాజు

**విశాఖపట్నం, జూన్ 18, జయ జయహే**



ఉత్తర నియోజక వర్గం పరిధి ఐటీఐ జంక్షన్ ప్రాంతంలో తీవ్ర నీటి ఇబ్బంది ఉందని వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ అధ్యక్షులు కేకే రాజు అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు పరిధిలో జీవీఎంసీ హైస్కూల్ (ఓల్డ్ ఐటీఐ జంక్షన్)లో సుమారు 700 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగా స్కూల్లో గాని చివరికి మధ్యాహ్న భోజన సమయంలో గాని విద్యార్థులకు తాగునీరు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం తాగడానికి సరిపడా నీరు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తల్లిదండ్రులు,స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు మా దృష్టికి తీసుకువచ్చారన్నారు. కూటమి ప్రభుత్వానికి , అధికారులకు విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం తగదని. పాఠశాలలో చదువుతున్న వందలాది మంది విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం సంబంధిత అధికారుల బాధ్యతగా పేర్కొన్నారు. ఇలాంటి ప్రాథమిక సౌకర్యం అందుబాటులో లేకపోవడం బాధాకరంగా పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్, విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తు.. విద్యార్థుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యవసర ప్రాతిపదికన తగిన తాగునీటి సదుపాయం కల్పించి ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ అధ్యక్షులు కేకే రాజు డిమాండ్ చేశారు.

# విస్తరిస్తున్న అనుకూలవాదం: ప్రతికూల పర్యవసానాలు

ప్రొఫెసర్. విశ్వేశ్వర రావు చెనమల్లు

అనుకూలవాదం అనేది ఏదైనా తప్పు, అవినీతి లేదా అనైతిక చర్య గురించి ప్రశ్నించినప్పుడు, ఆ అంశానికి నేరుగా సమాధానం ఇవ్వకుండా "వాళ్లు కూడా ఇదే చేశారు కదా?", "వారి తప్పుల గురించి ఎందుకు మాట్లాడరు?" అంటూ చర్చను అసలు సమస్య నుంచి పక్కదారి పట్టించే ధోరణి. ఇది ఒక మానసిక, సామాజిక మరియు రాజకీయ వ్యూహంగా పనిచేస్తూ, వాస్తవ సమస్యలపై నిర్మాణాత్మక చర్చ జరగకుండా అడ్డుకుంటుంది. ప్రస్తుతం రాజకీయాలు, కుటుంబ వ్యవస్థ, వ్యాపార రంగం, సామాజిక మాధ్యమాలు వంటి అనేక రంగాల్లో ఈ ధోరణి విస్తరిస్తోంది.

తర్కశాస్త్ర పరంగా అనుకూలవాదం "ఏబ ాబశీనబవ" (నువ్వూ అలాగే చేశావు) అనే తార్కిక దోషానికి సమానమైనది. ఇందులో ఒక వాదన నిజమా కాదా అనే విషయాన్ని పరిశీలించకుండా, విమర్శించిన వ్యక్తి లేదా వర్గం గత ప్రవర్తనను ప్రస్తావించి విమర్శను తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. అరిస్టాటిల్ తర్కంలో వ్యక్తిపై దృష్టి మళ్లించడం సత్యాన్వేషణకు ఆటంకమని పేర్కొన్నాడు.

శీతయుద్ధ కాలంలో సోవియట్ యూనియన్ పాశ్చాత్య దేశాల విమర్శలకు ప్రతిగా వారి సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ ఈ పద్ధతిని విస్తృతంగా ఉపయోగించింది. అందువల్లే Whataboutism అనే పదం రాజకీయ విశ్లేషణలో ప్రాచుర్యం పొందింది. జార్జ్ ఆర్వెల్ తన "పాలిటిక్స్ అండ్ ది ఇంగ్లిష్ లాంగ్వేజ్" వ్యాసంలో, అలాగే హన్నా అరెండ్ తన "ట్రూత్ అండ్ పాలిటిక్స్" రచనలో సత్యాన్ని వక్రీకరించే రాజకీయ భాషను విమర్శించారు.

అనుకూలవాదం పెరిగినప్పుడు జవాబుదారీతనం తగ్గిపోతుంది, నిజమైన సమస్యలు చర్చకు రాకుండా పోతాయి, నైతిక విలువలు బలహీనపడతాయి. కాబట్టి "వాళ్లు కూడా చేశారు" అనే వాదనకు బదులుగా "ఇది సరైందా, తప్పా?" అనే ప్రశ్నతో ప్రతి అంశాన్ని పరిశీలించడం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అవసరం.

## కుటుంబ బంధాల విచ్ఛిన్నం

కుటుంబ సంబంధాలు పరస్పర నమ్మకం, గౌరవం, నిజాయితీ, బాధ్యతలపై ఆధారపడి ఉంటాయి. అయితే అనుకూలవాదం దాంపత్య జీవితంలో ప్రవేశించినప్పుడు చిన్నచిన్న విభేదాలు కూడా పెద్ద సమస్యలుగా మారే అవకాశం ఉంటుంది. భార్యాభర్తల మధ్య ఏదైనా తప్పు, నిర్లక్ష్యం లేదా బాధ కలిగించే ప్రవర్తన గురించి చర్చ జరిగినప్పుడు, ఆ అంశాన్ని అంగీకరించి పరిష్కరించడానికి ప్రయత్నించకుండా "నువ్వు కూడా అప్పుడలా చేశావు కదా", "నీ కుటుంబం చేసిన తప్పుల గురించి ఎందుకు మాట్లాడవు?", "నీ తప్పులు ముందు చూసుకో" వంటి ప్రతిస్పందనలు ఇవ్వడం అనుకూలవాదానికి ఉదాహరణ.

ఉదాహరణకు, భర్త కుటుంబ ఖర్చుల విషయంలో బాధ్యతగా వ్యవహరించడం లేదని భార్య ప్రశ్నిస్తే, ఆ విషయానికి సమాధానం చెప్పకుండా "నీకు ఇంటి పనులపై ఎంత శ్రద్ధ ఉంది?" అని ఎదురుదాడి చేయవచ్చు. అలాగే భార్య తన ప్రవర్తన వల్ల భర్తకు కలిగిన అసంతృప్తిని అర్థం చేసుకోవడానికి బదులుగా, "నీ గత తప్పుల గురించి ఎందుకు మాట్లాడటం లేదు?" అని విషయాన్ని మళ్లించవచ్చు. ఇలాంటి సందర్భాల్లో అసలు సమస్యకు పరిష్కారం దొరకదు; కొత్త ఆరోపణలు మాత్రమే చేరుతాయి.

కాలక్రమేణా ప్రతి సంభాషణ ఒక సమస్య పరిష్కార వేదికగా కాకుండా, పాత తప్పులను గుర్తుచేసుకునే వాదనగా మారుతుంది. భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకోవడం కంటే తమను తాము సమర్థించుకోవడానికే ఎక్కువ సమయం కేటాయిస్తారు. దీనివల్ల పరస్పర విశ్వాసం క్షీణిస్తుంది. తమ భావాలను నిజాయితీగా చెప్పినా వినిపించుకోవడం లేదనే భావన ఇద్దరిలోనూ పెరుగుతుంది.

అనుకూలవాదం కారణంగా బాధ్యత స్వీకరించే సంస్కృతి తగ్గిపోతుంది. "నేను తప్పు చేశానా?" అనే ఆత్మపరిశీలనకు బదులుగా "అవతలి వ్యక్తి కూడా తప్పు చేశాడు" అనే వాదన ప్రధానమవుతుంది. ఫలితంగా సమస్యలు పేరుకుపోతాయి. చిన్న విభేదాలు పరిష్కారం కాక సంవత్సరాల పాటు కొనసాగి, భావోద్వేగ దూరాన్ని పెంచుతాయి.

దీర్ఘకాలంగా కొనసాగిన ఈ పరిస్థితి దాంపత్య బంధాన్ని బలహీనపరుస్తుంది. పరస్పర గౌరవం తగ్గిపోవడం, సంభాషణలు వాగ్వివాదాలుగా మారడం, ఒకరి పట్ల మరొకరికి నిరాశ పెరగడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. చివరకు కలిసి జీవించడం కష్టంగా అనిపించే స్థితికి చేరుకుని, కొన్ని సందర్భాల్లో విడాకుల వరకు దారి తీసే ప్రమాదం ఉంటుంది.

అందువల్ల దాంపత్య జీవితంలో సమస్యలను పరిష్కరించాలంటే అనుకూలవాదాన్ని పక్కనపెట్టి, ప్రతి అంశాన్ని దాని స్వరూపంలోనే పరిశీలించడం అవసరం. తప్పును సమర్థించడం కాకుండా అంగీకరించడం, పరస్పరం వినడం, పరిష్కారంపై దృష్టి పెట్టడం వంటి లక్షణాలే కుటుంబ బంధాలను బలోపేతం చేస్తాయి.

## రాజకీయ అనైతికత పెరగడం

అనుకూలవాదం అత్యంత స్పష్టంగా కనిపించే రంగం రాజకీయాలే. ప్రజా ప్రతినిధులు లేదా రాజకీయ పార్టీలు తమపై వచ్చిన అవినీతి, అక్రమాలు లేదా పరిపాలనా వైఫల్యాల ఆరోపణలకు నేరుగా సమాధానం ఇవ్వకుండా, "గత ప్రభుత్వం కూడా ఇదే చేసింది", "ప్రతిపక్షం ఇంకా పెద్ద తప్పులు చేసింది" అంటూ చర్చను అసలు సమస్య నుంచి మళ్లిస్తుంటాయి. దీంతో ప్రజలు సమస్య యొక్క వాస్తవ స్వరూపాన్ని తెలుసుకునే అవకాశాన్ని కోల్పోతారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూడా ఇటువంటి ధోరణి తరచుగా కనిపిస్తుంది. అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్షంపై కేసులు, రాజకీయ వేధింపులు లేదా పరిపాలనా ఒత్తిడిని ఉపయోగిస్తోందనే ఆరోపణలు వస్తుంటే, ప్రతిపక్షం ప్రభుత్వం చేపట్టిన చర్యలను విమర్శించడంతో పాటు కొన్నిసార్లు పెట్టుబడిదారుల్లో అనిశ్చితి పెంచే వ్యాఖ్యలు చేస్తుందని విమర్శలు ఎదుర్కొంటుంది. అదే సమయంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులు లేదా విధానాలను కొనసాగించకుండా నిలిపివేయడం లేదా మార్చడం కూడా సాధారణంగా కనిపిస్తుంది.

ఇలాంటి రాజకీయ పోటీ ఆరోగ్యకరమైన విధాన చర్చలకు దారి తీసే బదులు, పరస్పర ఆరోపణలు మరియు ప్రతీకార రాజకీయాలకు దారితీస్తుంది. ఫలితంగా పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతింటుంది, దీర్ఘకాలిక అభివృద్ధి ప్రాజెక్టులు ఆలస్యం అవుతాయి, ప్రభుత్వ వనరులు వృథా అవుతాయి. పాలకులు, ప్రతిపక్షాలు పరస్పరం నిందించుకోవడంలోనే సమయం గడిపితే, రాష్ట్ర అభివృద్ధి మందగిస్తుంది లేదా కొన్నిసార్లు పూర్తిగా నిలిచిపోతుంది. ప్రజాస్వామ్యంలో అధికార మార్పు సహజమైనదే అయినప్పటికీ, అభివృద్ధి కార్యక్రమాల కొనసాగింపు మరియు జవాబుదారీతనం లేకపోతే రాష్ట్ర పురోగతి తీవ్రంగా ప్రభావితమవుతుంది.

## ఆర్థిక నేరాలు పెరగడం

వ్యాపార, ఆర్థిక రంగాల్లో అనుకూలవాదం ప్రమాదకర ప్రభావాన్ని చూపుతోంది. పన్ను ఎగవేత, అక్రమ లావాదేవీలు, బ్యాంకు మోసాలు లేదా కార్పొరేట్ అవకతవకలు బయటపడినప్పుడు, నేరానికి బాధ్యత వహించాల్సిన వ్యక్తులు లేదా సంస్థలు "ఇతర కంపెనీలు కూడా ఇదే చేస్తున్నాయి", "ఇది వ్యాపార ప్రపంచంలో సాధారణమే" వంటి వాదనలతో తమ చర్యలను సమర్థించుకునే ప్రయత్నం చేస్తుంటాయి. దీంతో అసలు సమస్యపై చర్చ జరగకుండా, బాధ్యత నుంచి తప్పించుకునే అవకాశాలు పెరుగుతాయి.

భారతదేశంలో వెలుగులోకి వచ్చిన అనేక ఆర్థిక కుంభకోణాలు ఈ ధోరణికి ఉదాహరణలు. నీరవ్ మోడీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ రుణ మోసం, విజయ్ మాల్యా భారీ బ్యాంకు రుణ ఎగవేత, అలాగే లలిత్ మోడీ చుట్టూ వచ్చిన ఆర్థిక వివాదాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. తాజాగా ఆభరణాల వ్యాపారవేత్త రాజేష్ మెహతా నేతృత్వంలోని రాజేష్ ఎక్స్పోర్ట్స్ భారీ ఆదాయ గణాంకాల వక్రీకరణ, నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలపై సెబీ విచారణ చేపట్టడం కార్పొరేట్ పాలనపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది.

దక్షిణ భారత రాష్ట్రాల్లో మద్యం విధానాలకు సంబంధించిన వివాదాలు కూడా ఆర్థిక నేరాల చర్చలో ప్రాధాన్యం పొందాయి. ఆంధ్రప్రదేశ్లో వెలుగులోకి వచ్చిన మద్యం కుంభకోణం కేసులో వందల కోట్ల రూపాయల ఆస్తులు జప్తు చేయబడ్డాయని, భారీ స్థాయిలో అవినీతి మరియు అక్రమ లావాదేవీల ఆరోపణలు ఉన్నాయని దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి.

ఇలాంటి సందర్భాల్లో "ఇతరులు కూడా చేశారు" అనే వాదన నేర తీవ్రతను తగ్గించదు. పైగా చట్టాల పట్ల గౌరవాన్ని బలహీనపరుస్తుంది. ఫలితంగా పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతింటుంది, నైతిక వ్యాపార సంస్కృతి క్షీణిస్తుంది, ఆర్థిక వ్యవస్థ పారదర్శకత కోల్పోతుంది. అనుకూలవాదం ఆర్థిక నేరాలను సమర్థించే సాధనంగా మారినప్పుడు, సమాజం మొత్తం దాని మూల్యం చెల్లించాల్సి వస్తుంది.

మీరు పేర్కొన్న ఉదాహరణల్లో కొన్ని రాజకీయ అభిప్రాయాలు, విమర్శలు, వివాదాస్పద ఆరోపణలుగా పరిగణించబడతాయి; అవి నిర్ధారిత వాస్తవాలుగా కాకుండా విమర్శకుల వాదనలుగా ప్రస్తావించడం సరైనది.

## బంధుప్రీతత్వం పెరిగిపోవడం

అర్హత, ప్రతిభ కంటే వ్యక్తిగత సంబంధాలు, కుటుంబ నేపథ్యం, రాజకీయ అనుబంధాలు లేదా కుల, ప్రాంతీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని బంధుప్రీతత్వం అంటారు. ఉద్యోగాలు, పదోన్నతులు, ప్రభుత్వ కాంట్రాక్టులు లేదా కీలక పదవుల నియామకాలలో ఈ ధోరణి కనిపించినప్పుడు, "ఇతరులు కూడా ఇదే చేస్తున్నారు", "గతంలో కూడా ఇలాగే జరిగింది" అనే వాదనలు తరచూ వినిపిస్తాయి. ఇది అనుకూలవాదానికి ఒక రూపం.

భారత రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, సినిమా రంగాల్లో బంధుప్రీతత్వంపై తరచూ చర్చ జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ విధానాలు కొందరు ప్రముఖ గుజరాత్ పారిశ్రామికవేత్తలకు, ముఖ్యంగా అంబానీ మరియు అదానీ వంటి వ్యాపార వర్గాలకు అనుకూలంగా ఉన్నాయనే విమర్శలను ప్రతిపక్ష పార్టీలు, సామాజిక కార్యకర్తలు వ్యక్తం చేస్తుంటారు. అదే విధంగా జయ్ షా బీసీసీఐ అధ్యక్షుడిగా, తరువాత అంతర్జాతీయ క్రికెట్ మండలి (×జజ) ఛైర్మన్గా ఎదగడంలో ఆయన కుటుంబ రాజకీయ నేపథ్యం ప్రభావం చూపిందని విమర్శకులు వాదిస్తారు. అయితే, ఆయన మద్దతుదారులు ఆయన పరిపాలనా సామర్థ్యం మరియు క్రికెట్ వ్యవస్థలో చేసిన సేవలను ప్రస్తావిస్తారు. అలాగే గౌతమ్ గంభీర్ భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్గా ఎంపిక కావడంపై కూడా రాజకీయ అనుబంధాల ప్రభావం ఉందని కొందరు విమర్శించగా, మరికొందరు ఆయన అంతర్జాతీయ క్రికెట్ అనుభవమే ప్రధాన కారణమని చెబుతారు.

ఇలాంటి సందర్భాల్లో అసలు ప్రశ్న వ్యక్తి అర్హత గురించా, లేక సంబంధాల ప్రభావం గురించా అన్నదే. బంధుప్రీతత్వాన్ని "అందరూ చేస్తున్నారు" అనే కారణంతో సమర్థించడం వల్ల ప్రతిభావంతులు అవకాశాలు కోల్పోతారు. ఫలితంగా సంస్థల సామర్థ్యం తగ్గి, సమాజంలో ప్రతిభ కంటే సంబంధాలకే ఎక్కువ విలువ ఉన్నదనే భావన బలపడుతుంది.

## నిజాయితీకి విలువ లేకపోవడం

సమాజంలో నిజాయితీ, సత్యనిష్ఠ, నైతికత వంటి విలువలు వ్యక్తిగత జీవితానికే కాకుండా సామాజిక వ్యవస్థల స్థిరత్వానికి కూడా పునాదిగా నిలుస్తాయి. అయితే అనుకూలవాదం విస్తరించినప్పుడు తప్పును అంగీకరించే సంస్కృతి క్రమంగా కనుమరుగవుతుంది. ఒక వ్యక్తి లేదా సంస్థ చేసిన తప్పును ప్రశ్నించినప్పుడు, దానిని సరిదిద్దే ప్రయత్నం చేయకుండా "ఇతరులు కూడా ఇదే చేస్తున్నారు" అనే వాదనతో సమర్థించుకోవడం సాధారణమవుతుంది. ఫలితంగా నిజం కంటే సమర్థనకు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తుంది.

నిజాయితీకి విలువ తగ్గిన సమాజంలో ప్రజల మధ్య పరస్పర నమ్మకం బలహీనపడుతుంది. కుటుంబాలు, వ్యాపారాలు, ప్రభుత్వ సంస్థలు, న్యాయ వ్యవస్థ వంటి అన్ని రంగాల్లో విశ్వాస సంక్షోభం ఏర్పడుతుంది. అబద్ధాలు, మోసాలు, అవినీతి, వంచనలు పెరిగి సామాజిక సంబంధాలు దెబ్బతింటాయి. నిజాయితీగా పనిచేసే వ్యక్తులు గుర్తింపు పొందకపోవడంతో నిరుత్సాహానికి గురవుతారు. క్రమంగా ప్రతిభ, కృషి, నైతికత కంటే మాయమాటలు, స్వార్థం, ప్రభావం ముఖ్యమనే భావన బలపడుతుంది. ఇలాంటి పరిస్థితులు సమాజ పురోగతిని అడ్డుకోవడమే కాకుండా, న్యాయం మరియు సమానత్వంపై ప్రజల విశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తాయి. అందువల్ల సత్యాన్ని అంగీకరించే సంస్కృతి లేకపోతే సమాజం నైతికంగా క్షీణించి అస్తవ్యస్త పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంటుంది.

## సామాజిక మాధ్యమాల ప్రభావం

సామాజిక మాధ్యమాల విస్తరణతో అనుకూలవాదం భారతదేశంలో మరింత వేగంగా వ్యాపిస్తోంది. ఫేస్బుక్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ వంటి వేదికల్లో ఏ రాజకీయ, సామాజిక లేదా ఆర్థిక అంశంపై విమర్శ వచ్చినా, దాని వాస్తవాలను చర్చించడం కంటే ప్రత్యర్థి పార్టీ, వర్గం లేదా నాయకుడు చేసిన తప్పులను ప్రస్తావించడం సాధారణమైంది. ఉదాహరణకు, ఒక ప్రభుత్వ వైఫల్యం గురించి ప్రశ్నిస్తే, "గత ప్రభుత్వం ఏమి చేసింది?" అనే ప్రశ్నతో చర్చను మళ్లించడం తరచుగా కనిపిస్తుంది. అదే విధంగా అవినీతి, నిరుద్యోగం, ధరల పెరుగుదల లేదా సామాజిక హింస వంటి అంశాలపై కూడా వాస్తవాల కంటే పరస్పర ఆరోపణలకే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది.

సోషల్ మీడియా అల్గోరిథమ్లు సంచలనాత్మక మరియు వివాదాస్పద కంటెంట్ను ఎక్కువగా ప్రోత్సహించడం వల్ల ఈ ధోరణి మరింత బలపడుతోంది. ఫలితంగా వాస్తవాధారిత చర్చలు తగ్గిపోతూ, రాజకీయ ధ్రువీకరణ, ద్వేషపూరిత ప్రచారం, తప్పుడు సమాచారం వ్యాప్తి పెరుగుతున్నాయి. ఇది ప్రజలలో విమర్శనాత్మక ఆలోచనను బలహీనపరచి, ప్రజాస్వామ్య సంభాషణ నాణ్యతను దెబ్బతీస్తోంది.

## అనుకూలవాదాన్ని నిర్మూలించడానికి సూచనలు మరియు సిఫార్సులు

అనుకూలవాదం అనేది ఒక తప్పు లేదా సమస్యపై సమాధానం చెప్పకుండా, ఇతరుల తప్పులను ప్రస్తావిస్తూ అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ధోరణి. ఈ వాదన పద్ధతి కుటుంబాల నుంచి రాజకీయాల వరకు అన్ని రంగాల్లో వ్యాపించి, బాధ్యత, నిజాయితీ, జవాబుదారీతనం వంటి విలువలను బలహీనపరుస్తోంది. అందువల్ల దీనిని గుర్తించి ఎదుర్కోవడం సమాజ శ్రేయస్సుకు అత్యంత అవసరం.

## బాధ్యత స్వీకరించే సంస్కృతిని పెంపొందించాలి

అనుకూలవాదం యొక్క ప్రధాన లక్షణం వ్యక్తులు తమ తప్పులను అంగీకరించకుండా ఇతరుల తప్పులను చూపించి తమను తాము సమర్థించుకోవడమే. కాబట్టి ఈ ధోరణిని తగ్గించాలంటే ముందుగా బాధ్యత స్వీకరించే సంస్కృతిని ప్రోత్సహించాలి. ఒక వ్యక్తి, సంస్థ లేదా నాయకుడు తన చర్యలకు తానే బాధ్యత వహించినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. "వాళ్లు కూడా చేశారు" అనే వాదనకు బదులుగా "నేను చేసినది సరైందా?" అనే ప్రశ్నకు సమాధానం వెతకాలి.

## కుటుంబాల్లో విలువల విద్య అవసరం

అనుకూలవాదాన్ని అరికట్టడంలో కుటుంబాల పాత్ర అత్యంత కీలకం. పిల్లలకు చిన్నప్పటి నుంచే నిజాయితీ, ఆత్మపరిశీలన, బాధ్యత మరియు తప్పును అంగీకరించే ధైర్యం వంటి విలువలను నేర్పించాలి. తల్లిదండ్రులు కూడా తమ తప్పులను అంగీకరించడం ద్వారా ఆదర్శంగా నిలవాలి. కుటుంబ సభ్యులు పరస్పరం నిందించుకోవడం కాకుండా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టే వాతావరణాన్ని సృష్టించాలి.

## విద్యా వ్యవస్థలో విమర్శనాత్మక ఆలోచనకు ప్రాధాన్యం

విద్యాసంస్థలు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా విమర్శనాత్మక ఆలోచన మరియు నైతిక నిర్ణయ సామర్థ్యాలను కూడా అభివృద్ధి చేయాలి. వాస్తవాలు, తర్కం మరియు ఆధారాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం నేర్పించాలి. దీనివల్ల యువత దారి మళ్లించే వాదనలను సులభంగా గుర్తించగలుగుతుంది.

## రాజకీయాలు మరియు ప్రజా జీవితంలో జవాబుదారీతనం

రాజకీయ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు ఆరోపణలకు నేరుగా సమాధానం చెప్పే సంస్కృతిని అలవరచుకోవాలి. గత ప్రభుత్వాలు లేదా ప్రత్యర్థుల తప్పులను ప్రస్తావించడం ద్వారా బాధ్యత నుంచి తప్పించుకోవడం ప్రజాస్వామ్యానికి హానికరం. పారదర్శకత, జవాబుదారీతనం మరియు నైతిక నాయకత్వం అనుకూలవాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

## మీడియా మరియు సామాజిక మాధ్యమాల బాధ్యత

ప్రస్తుతం అనుకూలవాదం వేగంగా వ్యాపించడానికి సామాజిక మాధ్యమాలు ఒక ప్రధాన వేదికగా మారాయి. అందువల్ల మీడియా సంస్థలు మరియు డిజిటల్ వేదికలు వాస్తవ నిర్ధారణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజలు కూడా ఏ వాదననైనా అంధంగా నమ్మకుండా దాని వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని పరిశీలించే అలవాటు పెంపొందించుకోవాలి. మీడియా చర్చలు సమస్య పరిష్కార దిశగా సాగాలి కానీ పరస్పర ఆరోపణల వేదికగా మారకూడదు.

## చట్టాల సమాన అమలు

చట్టాలు మరియు నియమాలు అందరికీ సమానంగా అమలైనప్పుడు మాత్రమే అనుకూలవాదానికి అవకాశం తగ్గుతుంది. వ్యక్తి హోదా, రాజకీయ ప్రభావం లేదా ఆర్థిక స్థితిని పక్కనపెట్టి తప్పును తప్పుగానే పరిగణించే వ్యవస్థ ఉండాలి. న్యాయవ్యవస్థ నిష్పాక్షికంగా వ్యవహరించినప్పుడే ప్రజల్లో న్యాయం పట్ల విశ్వాసం పెరుగుతుంది.

## ముగింపు

అనుకూలవాదం కేవలం ఒక వాదన పద్ధతి మాత్రమే కాదు; అది సత్యం, బాధ్యత, నైతికతలను బలహీనపరిచే సామాజిక సమస్య. దీనిని నిర్మూలించాలంటే వ్యక్తిగత స్థాయి నుంచి ప్రభుత్వ స్థాయి వరకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. తప్పును సమర్థించడం కాకుండా అంగీకరించి సరిదిద్దే సంస్కృతిని పెంపొందించినప్పుడే ఆరోగ్యకరమైన కుటుంబాలు, పారదర్శకమైన రాజకీయ వ్యవస్థ మరియు నైతిక విలువలతో కూడిన సమాజం నిర్మితమవుతుంది.

ప్రొఫెసర్.
విశ్వేశ్వర రావు
చెనమల్లు



# విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పించండి

పాఠశాల హెచ్ఎం టి. వెంకటేశ్వర్లు

ఓజిలి - జయ జయహే :

విద్యార్థులకు ఆర్టిసి బస్సు సదుపాయం పాఠశాల సమయానికి కల్పించాలని కురుగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయుడుటి.వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓజిలి మండలం కురుగొండ గ్రామానికి ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు గూడూరు డిపో నుండి ఆర్టీసీ బస్సు వస్తుందని ,కానీ గూడూరు నుంచి ఓజిలి మండల పరిధిలోని వాకాటి వారి కండ్రిగ, వెంకటరెడ్డి పాలెం, ఆచార్ల పార్లపల్లి, కొండవల్లిపాడు, మానమాల గ్రామాల మీదుగా కురుగొండ గ్రామానికి ఉదయం 7:30 గంటలకు చేరుకోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నిబంధనల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆచార్ల పార్లపల్లి, కొండవల్లి పాడు, మానమాల గ్రామాల నుండి సుమారు 100 మంది విద్యార్థులు కురుగొండ జడ్పీ ఉన్నత పాఠశాలకు వస్తున్నారని తెలిపారు. గూడూరు నుండి కురుగొండకు వచ్చే ఆర్టీసీ బస్సు పాఠశాల సమయానికి ముందే ఉదయం 7:30 గంటలకు కల్లా కురుగొండ గ్రామానికి చేరుకోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఆ సమయానికి ఆర్టీసీ బస్సును అందుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. చేసేదేమిలేక ఒక్కోవిద్యార్థి నెలకు ఆటోకు 700 రూపాయలు చెల్లిస్తూ పాఠశాలకు వస్తున్నారని పేర్కొన్నారు. ఆటో చార్జీలకు డబ్బులు లేక చాలా మంది పేద విద్యార్థులు ఇంటి దగ్గరే ఉండిపోతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు కురుగొండ గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని గూడూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఈ సందర్భంగా కోరారు.




# నేడు గ్రామ గ్రామాన గ్రామ సభలు

మాడుగుల జూన్ 18 జయ జయహే



స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు పరిధిలో యు ఎఫ్ ఎస్ డేటా సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) ధృవీకరణ కోసం ఈనెల19న ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్టు ఎండి ఒకే అప్పారావు గురువారం తెలిపారు. ప్రభుత్వ సేవల పారదర్శకత కోసం ఈ ధృవీకరణ ప్రక్రియ అత్యంత కీలకమైనదన్నారు. యు ఎఫ్ ఎస్ డేటా జాబితాను మన స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మీ కుటుంబ వివరాలను సరే చూసుకోవాలన్నారు. నేపథ్యంలో శుక్రవారం నిర్వహించే గ్రామ సభలుకి ప్రజలందరూ విధిగా హాజరు కావాలన్నారు. ఈ నెల 19 నుండి 26 వరకు ఫిర్యాదుల నమోదు చేయబడునని, మీ డేటాలో కులం, పేరు లేదా ఇతర వివరాలకు సంబంధించి ఏవైనా తప్పులు ఉన్నట్లయితే, సభలో తెలియజేయవచ్చన్నారు. లేదా సంబంధిత సిబ్బంది వద్ద సరైన ఆధారాలతో ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చన్నారు. ఆ తప్పులను విచారించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందనీ తెలిపారు. మీ వివరాలు సరిగ్గా ఉంటేనే భవిష్యత్తులో ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతాయన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల ఉక్కుపాదం

రాజమహేంద్రవరం, జయజయహే బ్యూరో:

తూర్పుగోదావరి జిల్లా పోలీసు శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, రాజమహేంద్రవరం సౌత్ జోన్ డీఎస్పీ ఏ. శివప్రియ పర్యవేక్షణలో, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. శివ గణేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 8 మంది వాహనదారులను పోలీసులు గుర్తించి కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని ఫస్ట్ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి. ఈశ్వరి ఎదుట హాజరుపరచగా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు శిక్షలు విధించబడ్డాయి. వీరిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా, మిగిలిన ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.70,000 జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టే డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1,
BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com